

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 30 డిసెంబర్ 2025

పేజీలు 17


# ప్రెస్‌క్లబ్‌పై జిల్లా కలెక్టర్ ఆనంద్ స్పష్టత..




**అడహాక్ కమిటీలకు.. ప్రామగాండ ప్రచారాలకు ఆస్కారం లేదు..**

**అక్రిడిటేషన్ ప్రామాణికంగా సభ్యత్వం..**

**ఎన్నికల్లో గెలిచిన కమిటీకే పూర్తి పగ్గాలు**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**





ఇటీవల ప్రెస్ క్లబ్ వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం విధితమే. జిల్లా కలెక్టర్ ఆనంద్ కు ఫిర్యాదులు చేరడంతో అనంతపురం ప్రెస్ క్లబ్ నిర్వహణ పట్ల ఆయన పూర్తిస్థాయి స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం ప్రెస్ క్లబ్ అధికారుల ఆధీనంలో ఉందని, ఎన్నికలు జరిగేవరకు అధికారులే పర్యవేక్షిస్తారన్నారు. అధికారులు ఇతర జిల్లాల ప్రెస్ క్లబ్ ల బైలాస్ పరిశీలిస్తున్నారని, త్వరలోనే అత్యుత్తమ బైలాస్ ఫైనలైజ్ చేసి ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అక్రిడిటేషన్ కలిగిన ప్రతి రిపోర్టర్ కు సభ్యత్వం ఉంటుందని, అలా సభ్యత్వం కలిగిన పాత్రికేయులు ఎన్నుకున్న కమిటీనే ప్రెస్ క్లబ్ కు సంబంధించి పూర్తిస్థాయి బాధ్యత వహిస్తుందన్నారు. అంతేతప్ప అడహాక్ కమిటీ, ఇతర కమిటీ అంటూ చేస్తున్న ప్రామగాండ ప్రచారానికి తమకు సంబంధం లేదన్నారు. ఎన్నికలలో గెలిచిన కమిటీని ఫైనల్ అని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ విస్పష్టం చేశారు.




## భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారని తీవ్ర విమర్శలు

### అనంతపురం విద్యుత్ శాఖ పవర్ హౌస్ పరపతి సహకార సంఘం లో నూతన ఉద్యోగుల నియామకం ....

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** కనీసం అర్హత కూడా లేని వారికి పట్టం కట్టారని తీవ్ర ఆరోపణలు వారి నియామకంలో భారీగా డబ్బులు చేతులు మారాయని తీవ్ర విమర్శలు ఈ వ్యవహారంలో కీలకంగా ఇద్దరూ యూనియన్ నాయకులు వ్యవహరించినట్లుగా ఆరోపణలు విద్యుత్ శాఖకు సంబంధించిన పరపతి సహకార సంఘంలో వారిని నియామకానికి సంబంధించి అనుమతి ఉందా లేక దానికి సంబంధించి ఆమోదం ఎవరు తెలిపారు అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది



ముక్కోటికి

## 'ఖాద్రి లక్ష్మీ నరసింహాలయం ముస్తాబు'

- నేడు ఉత్తర రాజగోపురం కింద భక్తులకు దర్శనం ఇవ్వనున్న శ్రీవారు
- విద్యుత్ కాంతులు.. వివిధ రకాల పుష్పాలతో శ్రీవారి ఆలయం ముస్తాబు
- భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు గావించిన ఆలయ అధికారులు
- ఎమ్మెల్యే కందికుంట ప్రత్యేక చొరవతో పనుల పరిశీలన
- నేటి తెల్లవారుజాము 3.30 గంటల నుంచి భక్తులకు దర్శనం..
- వేలాదిగా తరలిరానున్న భక్తులు

05

## చుక్కకు ముక్క ఎర..

- అనంత దాబాల్లో యదేచ్ఛగా మద్యం..
- 31 వేడుకలే టార్గెట్ గా వ్యాపారం..
- చోద్యం చూస్తున్న ఆయా సర్కిల్ పోలీసులు..

04

చక్రం తిప్పు తున్న మున్సిపాలిటీ సిస్టం ఆపరేటర్స్

# కాసుల కోసం తి(రో)రు మణి




**ధర్మవరం మున్సిపాలిటీలు ఆయనో చిరుద్యోగి.... అవినీతిలో అతిపెద్ద తిమింగలమే..... ఆయన టార్గెట్.... పేదలను మోసం చేయడమే... తిమ్మిని బమ్మిని చేయడంలో ఆయన ఘరాపాటి.... నిరుపేదలకు ఇచ్చిన పట్టాలైతేనేమి.... ఆయనకు డోంట్ కేర్... కాసులు ఇస్తే చాలు ఆపేద ఇంటి పట్టానే తారుమారు చేయడంలో ఆయనకు ఎవరూ సాటిరారు... ఆయనకు పేదలన్న కరుణ జాలి ఏ మాత్రం ఉండదు. పైసలిస్తే ఎంతటికైనా బరితెగిస్తున్నారు.**

- రొక్కమిస్తే ఇంటి పట్టాలు తారుమారులో ఘనుడు
- ఆన్లైన్లో పేరు తొలగించి మరొకరికి పట్టా
- పేదవాడిని టార్గెట్గా చేసి తొలగింపుల పర్వం
- ఒక్కో పట్టాకురూ.50వేలనుంచి రూ.లక్ష దాకా వసూళ్లు
- వెయ్యి పట్టాలకు పైగా పేదల నుంచి మరొకరికి బదిలీ
- పట్టాలకోసం కలహాల కుంపటి రాజేస్తున్న ఉద్యోగి

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి/ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్**

కాసుల కోసం కక్కుర్తి పడే ఆ చిరుద్యోగి తిరు 'మణి'. ఉన్నతాధికారుల వద్ద ఉండే కీ (పాస్వర్డ్) దొంగలించి యదేచ్ఛగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ పేదల నోట్లో మట్టి కొడుతున్నారు. ప్రభుత్వం మారిన ఆయనలో అవినీతి బుద్ధి పోలేదు... ఇప్పటికీ పలువురి పట్టాలను ఆన్లైన్లో తొలగించి కొత్త పట్టాలు సృష్టిస్తూ...

మిగతా 3లో



### పిజిఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే

## సహించేది లేదు..

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జున, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 467 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో నిత్యం మానిటర్ చేసుకుంటూ అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలను శ్రద్ధ పెట్టి పరిష్కరించేలా చూడాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంఈఓ 2 తిమ్మప్ప సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో 9వ తరగతి విద్యార్థులకు స్వీయ అభ్యసన సామర్థ్యాలను పెంచడం కోసం అమలు చేస్తున్న పాల్ ల్యాబ్ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో పూర్వపు విద్యార్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద తెలిపారు. యాడికి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు 1970–75సంవత్సరపు పూర్వపు విద్యార్థుల గెట్ టుగెదర్ ప్రోగ్రాం అక్టోబర్ 26వ తేదిన ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ బ్యాచ్ కి చెందిన ఆరు మంది పూర్వ విద్యార్థులు కలిసి డిసెంబర్ 29వ తేదిన అనగా సోమవారం అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విశేష ప్రతిభ కలిగిన విద్యార్థులకు నగదు అందజేత : యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.5000లు ద్వితీయ బహుమతి రూ.3000లు తృతీయ బహుమతి రూ.2000ల నగదును అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు వై వెంకటేశ్వర్లు, సి మహబూబ్బాషా, ఎల్ నల్లప్ప, జై సత్యనారాయణ, బి మంజుల, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి ఫస్ట్ అంటూ రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తప్పవు : సిఐ హరినాథ్



కళ్యాణ్ దుర్గం టౌన్ మేజర్ న్యూస్ : జనవరి ఫస్ట్ అంటూ రోడ్లపై వస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హరినాథ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ హరినాథ్ మాట్లాడుతూ.. రేపటి నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, 31 సెలబ్రేషన్ చేసుకుంటూ, రోడ్లపై ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టణంలో శబ్దాలు చేస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని సీఐ తెలిపారు. అర్ధరాత్రి యువకులు రోడ్లపై వచ్చి కేక్ కటింగ్ లు, అరుపులు, చట్ట విరుద్ధ పనులకు పాల్పడి, ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. 31 తేదీన రాత్రి 10 గంటలకు హోటల్స్,రెస్టారెంట్లు, దాబాలు బార్లు మూసివేయాలన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి జనవరి ప్రశాంతత వాతావరణంలో సెలబ్రేషన్ చేసుకోవాలని, ముఖ్యంగా యువకులకు, ప్రజలకు సీఐ హరినాథ్ విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు తాడిపత్రి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. డిసెంబర్ 24 ప్రారంభమై సోమవారం29 న ఆటలు పోటీలు ముగిశాయి. పోటీల్లో బాలికల విభాగం కోకో, కబాడీ, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు. అలాగే బాలుర విభాగంలో క్రికెట్, కబడ్డీ, తదితర పోటీలు నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు నాగవీరారెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం అరవింద ఆశ్రమ పాఠశాలలో బహుమతులు ప్రధానం చేయు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలు విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు, వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రైవేట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక,ఫిర్యాదులకు చట్టపరమైన పరిష్కారం చూపాలి

**70 ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జగదీష్ !!**




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ప్రతీ పిటీషన్‌ను చట్ట పరిధిలో సమగ్రంగా విచారించి పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ . జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన, నాణ్యతతో పరిష్కరించాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా జిల్లా పోలీసు శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా ఎస్పీ గారు 70 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి పిటీషనర్‌తో ముఖాముఖి సంభాషిస్తూ వారి సమస్యలను లోతుగా విన్నారు.అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి, చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆలస్యం లేకుండా ఫాలోఅప్ చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భార్యాభర్తల మధ్య వివాదాలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా అందినట్లు అధికారులు తెలిపారు. సమస్యలు పరిష్కార దిశగా ముందుకెళ్లేలా కౌన్సిలింగ్ మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ అశ్విని మణిదీప్ , ట్రైనీ ఐపీఎస్, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి వినతుల స్వీకరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను తహసిల్దార్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు భూ సమస్యలు పరిష్కారం, వివిధ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో పి దివాకర్, డిప్యూటీ తహసిల్దార్ అరుణ, ఎంఈఓ వెంకటస్వామి, మండల సర్వేయర్ రఘునాథ్, ఏవో వెంకట్ కుమార్, ఏపీవో నాంచారమ్మ, పి ఆర్ జెఈ శేషయ్య, హౌసింగ్ ఏఈ సంపత్ ,అగ్రికల్చర్, ఐసిడిఎస్, అధికారులు, ఆర్ఐ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- సెర్ప్ రాష్ట్ర డైరెక్టర్ పద్మావతి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగించాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని సెర్ప్ రాష్ట్ర డైరెక్టర్ పద్మావతి, సెర్ప్ కార్యక్రమాల అధికారిని, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి శైలజ తెలిపారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సెర్ప్ అధికారులు మహిళలకు గార్మెంట్ పరిశ్రమ, వస్త్ర ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి మహిళల ఆలోచనలను తెలుసుకొని, వారి ఉపాధిని పరిశీలించి రానున్న ఆరు నెలల కాలంలో సాధ్యమైనంత ఎక్కువ మంది మహిళలకు గార్మెంట్ వస్త్ర పరిశ్రమపై ఉపాధి కల్పించాలన్నది లక్ష్యంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారి శివయ్య, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఎడి వరప్రసాద్, కుట్టు మిషన్ నైపుణ్యం కలిగిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల పేరుతో హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవు : సీఐ కౌలుట్లయ్య



శింగనమల,మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవని శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరు వ్యవహరించి హద్దులు మీరినా చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు రేపటి నుంచి న్యూ ఇయర్ వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను అమలు పరుస్తున్నామని, న్యూ ఇయర్ అంటూ రోడ్లపై కొచ్చి, మద్యం సేవించడం, ద్విచక్ర వాహనాలు తిప్పడం, మద్యం సేవించి, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ వ్యవస్థ నిబంధనలను ప్రజలు తూచా తప్పకుండా పాటించాలన్నారు.డిసెంబర్ 31 తేదీన సాయంకాలం 4గంటల నుండి జనవరి 1వ తారీఖు ఉదయం 9 గంటల వరకు హోటల్స్, రెస్టారెంట్స్, దాబాలు, మద్యం దుకాణాలు, మూసివేయాలన్నారు. శింగనమల సర్కిల్ పరిధిలోని శింగనమల,గార్లదిన్నె,నార్పల మండలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లకు, తావు లేకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.న్యూ ఇయర్ అంటూ యువకులు విచ్చలవిడిగా మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ, మీ అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు,యువకులు ముఖ్యంగా యువత వారి తల్లి,దండ్రులు గమనించి పోలీసు వ్యవస్థ ఇచ్చిన నిబంధనలను ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని సీఐ కౌలుట్లయ్య విజ్ఞప్తి చేశారు.

## మంజునాథ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన 30 కుటుంబాలు



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం మరేంపల్లి గ్రామం నుండి 30 కుటుంబాలు జనసేన పార్టీ సిద్ధాంతలకు ఆకర్షతులై నియోజకవర్గం ఇంచార్జ్ మంజునాథ్ గౌడ సమక్షంలో పార్టీ చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారి వివరాలు కురుబ వసంత్ కుమార్ , హరినాథ్ గౌడ్, ఓంకార్ నాయక్, సిద్దలింగ, లింగరాజు, తిరుమలేష్, మైలేరి, సోమశేఖర్, తిప్పేస్వామి, శివన్న, హరికృష్ణ నాయక్, రామకృష్ణ నాయక్, సురేష్, మనోజ్ హనుమప్ప, సంజీవప్ప, సిద్దన్న, అంజనప్ప, రవికుమార్, మంజునాథ్ తదితరులు మరియు నాయకులు రంజితకుమార్, సికందర్ బాష, హర్షవర్ధన్, మొహమ్మద్ బాష, కురుబ వంశీ, శివరాం,మొహమ్మద్, వడ్డే శ్రీను విజయకుమార్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో జనసేనను బలోపేతం చేస్తాం..

**కార్యాలయ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జి, ఉమ్మడి జిల్లాల జనసేన ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలం జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, జనసేన మండల కన్వీనర్ జయరాం, బుక్కపట్నం పట్టణ కన్వీనర్ దాసరి శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ పూల శివ హాజరయ్యారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పరిపాలన సిద్ధాంతాల పట్ల ప్రజల్లో ఎంతో విశ్వాసం ఉందన్నారు. ఆ సానుకూలతను పార్టీ బలోపేతానికి ఉపయోగించుకునే విధంగా మండల కార్యాలయం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని పత్తి చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తోట అనిల్ కార్యకర్తలు రాయల్ రమణ, మన్సూర్, బోడపాటి సాయి కుమార, కర్ణం లోకేష్, గోరంట్ల పల్లి నరేంద్ర, నాయిని భాస్కర, సంకు మహేష్, అంజి రమేష్ పాముదుర్తి గ్రామంలో జనసేన నాయకులైన రాజు, నరేంద్ర, కిరణ్, గోవర్ధన్, గారదాల శ్రీనివాసులు, రంగనాథ్, ఆది రమేష్ సాయి శీన నరేష్ పురుషోత్తం సూరి అశోక్ మరియు అగ్రహారం నాయకులు అనంత శివ కేశవులు, జి వెంకటేశు, రామంజి, చరణ్, యశ్వంత్, శ్రీధర్, సురేష్ కూటమి నాయకులు శెట్టిపల్లి సతీష్, ఆకుల చంద్ర, కర్ణం సూరి, జంగం వెంకట్రాముడు, టౌన్ కన్వీనర్ కేసి రాష్ట్ర లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ యశోదమ్మ, కురవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సుధీర్, మంజు, అంజి, జన సేన పార్టీ మండల అధ్యక్షులు ఈశ్వర్ మహేష్ పెద్దన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాసులకోసం తి(రో)రు 'మణి'

మొదటి పేజీ తరువాయి

బహిరంగంగా పట్టాలను అమ్మకానికి పెట్టేశారు. ప్రతి పట్టాకు విలువను బట్టి రూ.50 వేల నుంచి రూ.లక్ష దాకా వసూలు చేస్తున్నారన్న విమర్శలు మునిసిపాలిటీ వర్గాల ద్వారా తెలుస్తోంది. తుంపర్తి కాలనీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు తిరు' మణి' 1000కి పైగా పట్టాలు నింపాదిగా మార్చేసి కోట్లాది రూపాయలు దండుకున్నట్లు పట్టణ వ్యాపితంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇంటి పట్టాల తారుమారు ఎలా జరుగుతుందంటే....గత వైసిపి ప్రభుత్వ హయాంలో పుట్టపర్తి రోడ్డు నందు తుంపర్తి వద్ద పేదలకు వేలాది పట్టాలు పంపిణీ చేశారు. ఈ ఇంటి పట్టాలు మున్సిపాలిటీలోని కొందరికి కల్పవృక్షంగా మారాయి. కొందరు రాజకీయ నాయకులు మున్సిపాలిటీ ఉద్యోగులు కుమ్మక్కై ఎడాపెడ పేదల పట్టాలను బినామీ పేర్లతో దోచేసి భారీ ఎత్తున సొమ్ము చేసుకున్నట్లు అప్పట్లో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. సందట్లో సడేమియా అన్నట్లు... కొందరు సిస్టం ఆపరేటర్లు అధికారుల పాస్వర్డ్లను చడీ చప్పుడు కాకుండా తెలుసుకొని భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సిస్టమ్ ఆపరేటర్ ఇప్పటికీ ఇంటి పట్టాలను విక్రయాలకు పెట్టడం ధర్మవరం పట్టణంలో తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. కొందరు పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. వారి దగ్గర డబ్బులు లేక కట్టుకోవడంలో కొంతమేర ఆలస్యం జరుగుతోంది. ఆసరాగా చేసుకున్న సిస్టం ఆపరేటర్ వివిధ కారణాలు చూపుతూ వాటిని తొలగిస్తూ మరొకరికి ఇంటి పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఎవరైనా నిర్ణయించిన సమయంలోపు నిర్మాణాలు కొనసాగించకపోతే జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఆ ఇంటి పట్టాలను తొలగించి మరొకరికి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సిస్టం ఆపరేటర్ జాయింట్ కలెక్టర్ అవతారమెత్తి తమ వద్ద ఉన్న పాస్వర్డ్ ద్వారా ఆన్లైన్లో తొలగించి మరొకరికి ఆ ఇంటి పట్టాను ఇస్తూ తద్వారా భారీ ఎత్తున కాసులు వసూలు చేస్తున్నట్లు బహిరంగ రహస్యంగా మారింది. ఒక్కో పట్టా రూ.50 వేలు పైమాటే.....ఇంటి పట్టాలు తారుమారు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆ మున్సిపాలిటీ ఉద్యోగి కాసుల కోసం బరితెగించి వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికి కూడా తుంపర్తి కాలనీలోని ఇంటి పట్టాలను అమ్మకాలు నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నట్లు సమాచారం. ఆ పట్టా విలువను బట్టి రూ.50వేల నుంచి రూ. లక్ష దాకా వసూలు చేస్తున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ ఆయాంలో ఓ వ్యక్తికి ఇచ్చిన పట్టాను 15 రోజుల క్రితం పట్టణానికి చెందిన మరో వ్యక్తికి పట్టా ఇచ్చి వారి నుంచి రూ.50 వేలు వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటివరకు 1000 పైగా ఇంటి పట్టాలు తారుమారు చేసి రూ కోట్లాది రూపాయలు అవినీతి పాల్పడినట్లు సమాచారం. కలహాల కుంపటి రాజేస్తున్న తిరు' మణి'.....కాసుల కోసం కక్కుర్తి పడుతూ పలువురు మధ్య కలహాల కుంపటి రాజేస్తూ వర్గ వైశ్యామ్యాలకు దారి తీసేలా ఆ తిరు ' మని' వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు లేకపోలేదు. గతంలో పేదలకు పట్టాలు ఇచ్చారు.. ఇచ్చిన పట్టాకు ఎటువంటి డోకా లేదని భావించిన పేదలకు ఆ చిరుద్యోగి చేసిన నిర్వాకానికి నిక్షేస్తులయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఇచ్చిన పట్టా వాటికి తగ్గ స్థలం ఉందనుకున్న ఆ పేద కుటుంబానికి ఒకసారి గా పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. వారికి ఇచ్చిన ప్లాటు లో ఒకరు ఆక్రమించుకోవడం ఇదేమని అడిగితే మాకు పట్టా ఇచ్చారని చూపడం ఈ రెండు పట్టాలు తీసుకుని ఆఫీసుకు వెళ్లి విచారిస్తే మొదటి ఇచ్చిన వ్యక్తి నెంబర్ను తొలగించి రెండో వ్యక్తికి ఇవ్వడానికి చూసి నివ్వెర పోయే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఇద్దరు ఆ స్థలం నాదంటే ....కాదుకాదు నాది అంటూ తగులాడుకునే పరిస్థితి ఈ ఉద్యోగి వల్ల ఏర్పడుతోంది. చివరికి ఇంటి పట్టా విషయంలో ఒకరు ఒకరు కొట్టుకుంటూ పోలీస్ స్టేషన్ వరకు పోయే పరిస్థితి ఏర్పడుతోంది. కాసుల కోసం ఆ చిరుద్యోగి బరితెగించి పట్టాలు తారుమారు చేయడం వల్ల రెండు వర్గాలుగా విడిపోయి కొట్టుకునే పరిస్థితి ధర్మవరం పట్టణంలో ఏర్పడుతోంది.




## వైకుంఠ ఏకాదశికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు!!

**శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీజగదీష్ !**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశముండటంతో, జిల్లా ఎస్పీ జగదీష్, శుక్రవారం అనంతపురం పాతవూరులోని పురాతన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో చేపట్టిన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భక్తుల రాకపోకల నిర్వహణ, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, ఎమర్జెన్సీ స్పందన ఏర్పాట్లపై ఎస్పీ, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా శాంతి యుత వాతావరణంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.ఆలయ పరిసర ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ పెంచడంతో పాటు, పిక్‌పాకెటింగ్, చోరీలు వంటి నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అలాగే ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టామని, భక్తులు పోలీసులకు సహకరించి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ. జగదీష్ ఈ సందర్భంగా కోరారు.ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, వన్‌టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు, దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఎల్ సి కాలువలో జంతు కళేబరాలు, చెత్త తొలగిస్తున్న అధికారులు



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని రామ్ నగర్ హెచ్ ఎల్ సి కెనాల్ వంతెన నందు గత మూడు రోజుల నుండి సెంటర్లకు చెత్తాచెదారం, జంతు కళేబరాలు అడ్డంగా పడి దుర్వాసన చెందడం వలన ప్రయాణికులు దుర్వాసన వలన చాలా ఇబ్బందులు పడి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ కు స్పందించిన శ్రీ చిక్కనేశ్వర వడియారు చెరువు సంఘం అధ్యక్షులు బీటి రమేష్ హెచ్.ఎల్.సి సిబ్బందితో దగ్గరుండి జెసిపి సహాయంతో జంతు కళేబరాలు చెత్తాచెదారం తొలగించారు. ఈ సందర్భంగా బీటికి రమేష్ మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతం నుండి జంతు కళేబరాలను కాలువలోకి పడేయడం ద్వారా నేరుగా ఆంధ్రాలోకి వచ్చి చెరువు లోకి చేరుతున్నాయన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడమే మా ఉద్దేశమని అన్నారు.

## గుంతబావి సమీపంలోని రైలు బ్రిడ్జి ...

**" జనవరి 02 నుంచి గుంతకల్లులోని ధర్మవరం రైల్వేగేటు అండర్ పాస్ పనులు.." -గుంతబావి రైలుబ్రిడ్జి తాత్కాలికంగా మూసివేత..**



**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** గుంతకల్లు పట్టణంలోని ధర్మవరం రైల్వేగేటు అండర్ పాస్ పనులు జనవరి 02 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో స్థానిక గుంతబావివద్ద ఉన్న నీటి ప్రవాహ వంతెనను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. రైళ్ళరాకపోకల సమయంలో ధర్మవరం రైల్వేగేటు వేసినప్పుడు స్థానికులు ఈబ్రిడ్జి మీదుగా భాగ్యనగర్–పాత బస్టాండ్–భాగ్యనగర్ మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. రైళ్ళరద్దీ పెరగడంతో గేట్ మూసివేసిన సమయంలో స్థానికులు తీవ్రఇబ్బందులు పడే వారు. దీంతో దశాబ్దాలుగా పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్మవరం రైల్వేగట్ సమస్యను పరిష్కరించాలని రైల్వేఅధికారులకు కోరేవారు ఈనేపథ్యంలో ధర్మవరం రైల్వే గేటును తొలగించి రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్ యూ బి) నిర్మించేందుకు నిర్ణయించింది. దీంతో జనవరి 02 నుంచి ప్రారంభం కానున్న ఆర్ యు బి నిర్మాణపు పనులలో భాగంగా ప్రస్తుతం గుంతబావి సమీపంలోని చిన్న బ్రిడ్జి మీదుగా రాకపోకలను నిషేధించడంతోపాటు, బ్రిడ్జిని తాత్కాలికంగా పూర్తిగా మూసివేస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో తెలిపారు. కావున పట్టణ ప్రజలు కొంత కాలం పాటు గుంతబావి వద్ద ఉన్న బ్రిడ్జి మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవలసిదిగా ఆయన తన ప్రకటనలో కోరారు.

## ఆలయాలను సందర్శించిన గ్రూప్ దేవాలయ ఇంచార్



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బొమ్మనహాల్ మండల గ్రూపు దేవాలయాల ఇంఛార్జి అధికారి బి బాబు సోమవారం దర్గా హొన్నూరు గ్రామంలో ఉన్న శ్రీ పోతప్ప స్వామి ఆలయం, ఈశ్వర ఆలయం, బీరప్ప ఆలయాన్ని సందర్శించారు. ఆలయాల స్థితిగతులు పున'ప్రతిష్ఠ గురించి మాజీ సర్పంచ్ వై కేశప్ప, సర్పంచ్ ఆర్ రామాంజనేయులు, గ్రామస్తులు చిన్న సిద్ధప్ప సూరా, తిప్పేస్వామి, వివిల్ రామాంజినేయులు, వి నాగప్ప, ఎర్రిస్వామి, గురుమూర్తి, కురుబ వన్నప్ప, పాలాక్షి ఇంకా గ్రామస్థులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పురాతన దేవాలయాలకు మంచి రోజులు వస్తున్నాయడానికి శుభసూచకం అని గ్రామస్తులు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న విష్ణు ఆలయాలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** ముక్కోటి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని విష్ణు ఆలయాలు ముస్తాబ్ అవుతున్నాయి. నేడు జరగబోయే వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని కోటవీధిలో గల పురాతనమైన నరసింహస్వామి ఆలయ ప్రాంగణం పూల మాలలతో అత్యంత సుందరంగా అలంకరించారు. వీటితోపాటు గుత్తిఆర్ఎస్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, తొండపాడు గంగాధర స్వామి ఆలయం, కరడి కొండ గ్రామంలో నూతనంగా వెలిసిన నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించారు. నేడు ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి, అన్న ప్రసాదం ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను చేశారు.

## నేడు, రేపు పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో నేడు, రేపు (మంగళవారం, బుధవారం) రెండు రోజులు పాటు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. నరసింహారెడ్డి సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ అశోక్ లేలాండ్, జీకేఎన్ ఆటోమోటివ్, రెనాల్ట్, మరియు వోల్వో కంపెనీల ప్రతినిధులు హాజరువుతున్నట్లు ఆయన తెలిపారు. కావున ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ మీడియట్, డిగ్రీ ఏ బ్రాంచ్ లోనైనా పూర్తి చేసిన జిల్లాకు చెందిన నిరుద్యోగులు తమ రెజ్యూమ్ మరియు సర్టిఫికెట్ల జిరాక్స్ కాఫీలతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

## నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ 2026

**నూతన క్యాలెండర్ ను విడుదల చేసిన తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఎంపీడీవో బివి రవి ప్రసాద్**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ, నిజాలను నిర్భయంగా రాసే నేటి దినపత్రిక సూర్య దిన దినాభివృద్ధి చెందాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో బివి రవి ప్రసాద్, ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్, ఆర్ఐ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ను తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్ పలు శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. తొలుత నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు అధికారులు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ను తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, గవి మఠం సహాయ కమిషనర్ కె. రాణి, హౌసింగ్ ఏఈ అశ్వర్థ, ఏవో రామకృష్ణుడు, ఏఈఓ వెంకటనారాయణ, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ జయప్రకాష్ గౌడ్, ఆర్ అండ్ బి సూపర్వైజర్ సుంకన్న, వీఆర్వోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మిల్లెట్ స్వీట్ హౌస్ ప్రారంభం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రజలను ఆరోగ్యవంతులుగా చేసేందుకే డయాబిటీస్ ఫ్రీ మిల్లెట్ స్వీట్ హౌస్‌ను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని సెరా ప్రెసిడెంట్ కుల్లాయిస్వామి పేర్కొన్నారు. సోమవారం మిల్లేట్ స్వీట్ హౌస్ దుకాణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెరా ప్రెసిడెంట్ కుల్లాయిస్వామి మాట్లాడుతూ.. ఈత బెల్లంతో తయారు చేసిన స్వీట్స్ తింటే అరోగ్యం బాగుంటుందనే ఉద్ధేశ్యంతోనే ఈ స్వీట్ హౌస్‌ను ప్రారంభించడం జరుగుతుందని, ఈత బెల్లంతో తయారు చేసిన స్వీట్స్‌ను మధుమోహంఉన్నవాళ్లు నిర్భయంగా తినవచ్చున్నారు. దీని వల్ల షుగరన వ్యాధి పెరగదని, అంతేకాకుండా ఈ బెల్లం తినడం వల్ల అనేక ఆరోగ్యకరమైన ఉపయోగాలు ఉన్నాయన్నారు. సెరా సంస్థ 1986 నుండే అనేక గ్రామాలలో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. జిల్లాలో రైతులు కేవలం వాణిజ్య పంటలకే ప్రాధాన్యతనిస్తూ కనీసం వారి కుటుంబాలకు తినేందుకు తిండి గింజలు పండిరచుకోలేని పరిస్థితులను ఈకాలంలో చూస్తూనే ఉన్నామన్నారు. అందుకే డాక్టర్ ఖాదర్ వలీ జిల్లాలో పర్యటించి తక్కువ వర్షపాతంతో పంటలు పండిరచే సాంప్రదాయ పంటలు సిరి ధాన్యాలు జిల్లాలో పండిరచాల్సిన అవసరం ఉందని, అనేక ప్రాంతాల రైతులు పండిరచాల్సిన పంటలు, సిరి ధాన్యాలు తినడం ద్వారా వచ్చే ఆరోగ్య విషయాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లాలో ఈత వనాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ ఈత చెట్ల ద్వారా ఆరోగ్యకరమైన పానీయం వస్తుందని, అదేవిధంగా ఈ నీరా ద్వారా బెల్లం కూడా తయారు చేయవచ్చునని తెలియజేశారు. ఈ నీరాను, దీని ద్వారా వచ్చే ఇతర ఉత్పత్తులను తయారు చేయడం మొదలు పెట్టడం జరిగిందని తెలియజేశారు.

# చుక్కకు ముక్క ఎర..

**అనధికారికంగా మద్యం బాబుల దినోత్సవంగా జరుపుకునే డిసెంబర్ 31 టార్గెట్‌గా దబా నిర్వాహ కులు చుక్కకు ముక్క ఎర వేస్తున్నారు. నగరంలోని బార్ ల నిర్వాహకులకు అర్ధరాత్రి 12 గంటల వరకు సమయం అనుమతి ఉంది. అయితే.. దాబాలలో మద్యం సేవించడానికి మాత్రం ఎలాంటి అనుమతులు లేవు. ఈ విషయం దాబాల నిర్వాహకులకు తెలియంది కాదు. అయినప్పటికీ.. తమ రాజకీయ ప్రోత్బలంతో నో.. లేక స్థానికంగా ఉన్న కొందరి పోలీసుల పరిచయంతోనో ఇప్పటికే యదేచ్ఛగా మద్యం సేవించేందుకు అనుమతి ఇస్తున్నారు.**

**అనంత దాబాల్లో యదేచ్ఛగా మద్యం..**

**31 వేడుకలే టార్గెట్ గా వ్యాపారం..**

**చోద్యం చూస్తున్న ఆయా సర్కిల్ పోలీసులు..**






డిసెంబర్ 31 సమీపిస్తుండడంతో ఇప్పటికే సోషల్ మీడియాలో చికెన్ బిర్యాని, మటన్ బిర్యానీ రీల్స్ ద్వారా మద్యం బాబులకు ఎరవేస్తున్నారు. నగర శివారులలోని డాబాలు మాత్రమే కాదు సుమ.. నగరంలోని వివిధ రెస్టారెంట్ లు కూడా ఈ అవకాశాన్ని ఆదాయవనరుగా మలుచుకునేందుకు తహతహలాడుతున్నాయి. మరి ఇప్పటికైనా ఆయా సర్కిల్ పోలీసులు మేలుకొని, అనధికార మద్యం విక్రయాలు, డాబాల్లో మద్యం సేవించేందుకు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటారా..?





## నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సరం క్యాలెండర్లను మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసి ప్రజల మన్నుల పొందిన నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి పత్రిక విలేకరులకు పాఠకులకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గుత్తి తహసిల్దార్ పుణ్యవతి సీఐ రామారావు ఎస్సై సురేష్ క్యాలెండరు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జింకల నారాయణస్వామి, డిప్యూటీ తహసిల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐ హనుమాన్ ప్రసాద్, విఆర్ఓ సురేంద్ర, మాజీ సర్పంచ్ నరసింహులు, టిడిపి నాయకులు కొత్తపల్లి రామాంజి, వన్నెదొడ్డి నరేంద్ర యాదవ్, నాగేంద్రతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశికి వైకుంఠనాథుడు ముస్తాబు..

### అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని రాజేంద్రనగర్‌లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశికి ఆ వైకుంఠ నాథుడు అందంగా ముస్తాబయ్యాడు. ఈ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని భావించి దర్శన, పూజా కార్యక్రమాలు, అలంకరణలు విస్తృతంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ దినానికి పురాణపరమైన విశేష ప్రాముఖ్యత ఉందని, శ్రీమహావిష్ణువు నివసించే వైకుంఠంలో ఈ రోజున వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయని అర్చకులు చెబుతున్నారు. దక్షిణాయనం ప్రారంభమైన ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు పాలకడలిలో యోగనిద్రకు ఉపక్రమించిన నారాయణుడు కార్తీక శుద్ధ ఏకాదశి రోజు మేల్కొంటారని, అనంతరం పుష్యమాస శుక్లపక్ష ఏకాదశి నాడు ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకుంటారని విశ్వాసం. అందుకే ఈ దినాన్ని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. ఈ రోజున వైష్ణవ దేవాలయాలలో ఉత్తర ద్వారాన్ని తెరచి భక్తులకు దర్శనం కల్పించడం ఆనవాయితీగా కొనసాగుతుందని, ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకుంటే సకల శుభాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 6.30 గంటల నుండి వైకుంఠ ద్వార ప్రవేశం ద్వారా భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.



వైకుంఠంలో ఆదిశేషునిపై కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సమేతంగా బ్రహ్మ, పార్వతి, పరమేశ్వరులు, నారదుడు, తుంబురుడు తదితర దేవతలతో కూడిన రూపాన్ని ప్రతిష్ఠించి విశేష పుష్పాలంకరణలతో అద్భుతంగా అలంకరించనున్నట్లు తెలిపారు. అలాగే వినాయకుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి గోదాదేవి, శ్రీ సూర్యనారాయణ స్వామి, శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి, శివుడికి ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీవారికి విశేష నారికేళ ఫల సమర్పణ చేయువారు వైకుంఠ ఏకాదశి రోజున పీచు తీయని కొబ్బరికాయను కొట్టకుండా సమర్పిస్తే అత్యంత విశేష ఫలితం కలుగుతుందని ఆలయ పండితులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, భక్తులకు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు సర్వదర్శనం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈసారి ప్రత్యేకంగా భక్తుల ఆరోగ్యాభివృద్ధిని ఆకాంక్షిస్తూ ధన్వంతరి స్వామిని ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది.

# నేడు వైకుంఠ ఏకాదశి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీప్రసన్న వేంకటరమణ స్వామి దేవాలయంలో నేడు (మంగళవారం) వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల ఉత్తర ద్వార దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చేర్మెన్ నల్లపూల వెంకటేశులు, దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కె.నరసింహారెడ్డి తెలిపారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం తెల్లవారుఝామున 4.30 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం గావించి సహస్రనామార్చన, లక్షతులసీ అర్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపను పొందాలని వారు కోరారు.

## బెలుగుప్పలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం బెలుగుప్ప తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో పృథ్వీ సాగర్, విద్యుత్ శాఖ అధికారి గంగాధర్ గుప్త, ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి, హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, ఆర్ఐ నాగేష్ బాబు, వీరి చేతుల మీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వంకు వారధిగా నేటి దినపత్రిక సూర్యవార్తలు ప్రచురించడం హర్షనీయమని, నేటి దినపత్రిక సూర్య భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

## నేడే ముక్కోటి ఏకాదశి వేడుకలు
## వైకుంఠ ద్వార దర్శనం కోసం ఏర్పాట్లు పూర్తి





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని శ్రీరంగాపురం రంగనాథ స్వామి ఆలయంలో, బెలుగుప్పలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో, రామసాగరం సమీపమున ఉన్న పెన్నా నది ఒడ్డున బూదగుమ్మలో వెలసిన వెంకటరమణ స్వామి ఆలయాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలకు మంగళవారం దేవాలయాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయని అని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం నుండి స్వాములవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, స్వామివారిని పూలతో సుందరంగా అలంకరించి అనంతరము స్వామివారిని భక్తులకు ఉత్తర ద్వారంలో (వైకుంఠ ద్వార దర్శనం) దర్శించుకొనుటకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.

### నిజాలు నిర్భయంగా రాసే పత్రిక

# నేటి దినపత్రిక సూర్య

**- క్యాలెండర్ ఆవిష్కరణలో హైకోర్టు న్యాయవాది వేణుగోపాలరావు**



హిందూపురం మేజర్ న్యూస్ :- నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజాభివృద్ధికి సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న పత్రిక , నేటి దినపత్రిక సూర్య అని హైకోర్టు న్యాయవాది, దివ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిజెపి నాయకులు పరిగి వేణుగోపాలరావు పేర్కొన్నారు.నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ను సోమవారం పరిగి వేణుగోపాలరావు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిష్పక్షపాతంగా, పార్టీలకు అతీతంగా, నిజం నిర్భయంగా ప్రకటిస్తున్న సూర్యా పత్రికదినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. అదేవిధంగా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి,పాత్రికేయులకు, పాఠకులకు ఆయన శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక హిందూపురం ఆర్సి ఇంచార్జ్ నాగేంద్ర, అర్బన్ రిపోర్టర్ జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### మడకశిర పావగడ పరిధిలో

# శరవేగంగా రైల్వే ట్రాక్ పనులు..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయింది.మడకశిర సరిహద్దులో గల కర్ణాటక రాష్ట్రమైన పావగడ నుండి మడకశిర వరకు రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు ఇప్పటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శరవేగంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతు పావగడ నుండి మడకశిరకు దాదాపు18 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.అంతేకాకుండా రైల్వే లైన్ నిర్మాణం పూర్తయ్యాక రైల్వే స్టేషన్ ఏర్పడితే మడకశిర పావగడ ప్రజలకు రవాణా సౌకర్యం కూడా మెరుగుపడుతుందని తెలియజేశారు.

### మైనర్‌లపై నేరాలకు పాల్పడేవారి పట్ల కఠిన చర్యలు

# -జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - మైనర్ బాలికల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధించిందని, బాధిత బాలికకు ప్రభుత్వం ద్వారా రూ.75,000 పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారన్నారు. ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జతీ.చీశీ.61/2025 గా నమోదు కాగా,దీచీూ చట్టం సెక్షన్ 76, 77 మరియు పోక్సో చట్టం సెక్షన్ 11 & 12 కింద విచారణ జరిగిందనీ,ఈ కేసు ూజూశ్రీ. ూజ చీశీ.131/2025 గా పోక్సో ప్రత్యేక సెషన్స్ కోర్టులో విచారణ జరిగిందన్నారు.గుట్ట కింద పల్లి గ్రామానికి చెందిన నరసింహులు (40) అనే వ్యక్తి, గోట్లూరు గ్రామానికి చెందిన 4 సంవత్సరాల మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించాడన్న ఫిర్యాదు మేరకు 05.05.2025 న కేసు నమోదు చేయబడిందనీ, దర్యాప్తు అనంతరం, కోర్టులో 8 మంది సాక్షులను విచారించిన తరువాత నేరం రుజువుకావడంతో, కేవలం ఆరు నెలల్లోనే బాధితురాలికి న్యాయం జరిగి, నిందితుడికి శిక్ష పడిందని ఎస్పీ తెలిపారు.పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పని చేసితక్కువ సమయంలోనే నిందితుడికి శిక్ష పడేలా కీలక పాత్ర పోషించిందనీ ఎస్పీ పేర్కొన్నారు.

### ముక్కోటికి ఖాద్రి లక్ష్మీ నరసింహాలయం

# ముస్తాబు



- నేడు ఉత్తర రాజగోపురం కింద భక్తులకు దర్శనం ఇవ్వనున్న శ్రీవారు
- విద్యుత్ కాంతులు.. వివిధ రకాల పుష్పాలతో శ్రీవారి ఆలయం ముస్తాబు
- ఎమ్మెల్యే కందికుంట ప్రత్యేక చొరవతో పనుల పరిశీలన
- నేటి తెల్లవారుజాము 3.30 గంటల నుంచి భక్తులకు దర్శనం..
- వేలాదిగా తరలిరానున్న భక్తులు

**కదిరి, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఏర్పాట్లు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.నేటి తెల్లవారుజామున 3.30 లక్ష్మీ నరసింహ స్వామి ఉత్తర రాజగోపురం కింద భక్తులకు శ్రీవారు దర్శనమివ్వనున్న మాటలు ఆలయ ప్రధాన అర్చకులు ఏవీ నరసింహాచార్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతూ వస్తుంది. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలపై ప్రత్యేక శ్రద్ధ చూపి భక్తులకు ఎలాంటి



అసౌకర్యం లేకుండా స్వామివారిని తనివి తీర దర్శించుకొని పునీతులు కావాలని ఏర్పాట్లు గావించడం జరిగింది. అందులో భాగంగానే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సోమవారం ఆలయంలో సౌకర్యాలు, ఆలయం ముస్తాబు తదితర విషయాలపై ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, అర్చకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి చర్చిం చారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం విద్యుత్ కాంతుల మధ్య.. వివిధ రకాల పుష్పాలంకరణ గావించడంతో ఆలయం శోభాయమానంగా రూపుదిద్దుకుంది. ఉత్తర రాజగోపురం కింద ఉన్న లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం వేల సంఖ్యలు భక్తులు తరలివచ్చి దర్శించుకోవడం జరుగుతుంది. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనభాగ్యం సాఫీగా జరిగేలా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆలయ అధికారులతో విస్తృతంగా చర్చించి ఏర్పాట్లు సైతం భావించడం జరిగింది. తూర్పు రాజగోపురం ముందు భాగంలో ప్రత్యేకంగా క్యూలైన్ల ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు పురుషులు వేర్వేరుగా క్యూలైన్ల ద్వారా ఆలయంలో ప్రవేశించి ఆపై ఉత్తర రాజగోపాలం కింద ఉన్న స్వామివారి దర్శనం కలిగేలా ఏర్పాట్లు గావించారు. అలాగే స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి,పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు సైతం చేపట్టారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గత పది రోజులుగా వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారిని భక్తులు దర్శించుకుని పునీతులు కావాలని ఇచ్చిన పిలుపుతో భక్తులు అధిక తరలి వస్తారని ఆలయ అధికారులు సైతం అంచనా వేస్తున్నారు.

### మహిళలకు ఉచిత గ్యాస్

# పంపిణీ : ఎమ్మెల్యే సింధూర రెడ్డి

**అమడగూరు పంచాయతీని స్మార్ట్ విలేజ్ గా తీర్చిదిద్దాం**

**మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాం.. ఎమ్మెల్యే**



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండలంలో సోమవారం గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, టీడీపీ యువనేత శ్యాం బాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 200 మంది పేద మహిళ లకు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఒకే సారి సామాజిక పెన్షన్ రూ.4వేలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1999 లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉమ్మడి ఏపీలో మహిళలకు దీపం కనెక్షన్ ప్రారంభించారని ఎమ్మెల్యే సింధూర రెడ్డి తెలిపారు. ఈ ఐదేళ్లలో అమడగూరు పంచాయతీని స్మార్ట్ విలేజ్‌గా తీర్చిదిద్దామన్నారు. అమడగూరు కు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తామని ఎమ్మెల్యే పేర్కొనడం జరిగింది. అనంతరం పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , ఎల్పిజి గ్యాస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పివివి రాజీవ్ , వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసులు, ఓడిసి కన్వీనర్ జయచంద్ర, బిజెపి మండల అధ్యక్షులు వేమ నారాయణ, బిజెపి జిల్లా నాయకులు మేకల శ్రీనివాసులు, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు శరత్ కుమార్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వల్లపు సోమశేఖర్, సర్పంచ్ షబ్బీర్, ఎస్సై గోపాలకృష్ణ ఎంపీడీవో మునెప్ప, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు, టిడిపి అధికార ప్రతినిధి జేకేపల్లి రెడ్డప్ప, టిడిపి సీనియర్ నాయకులు నాగేందర్ రెడ్డి ,ప్రసాద్, రామకృష్ణ, కుమార్ రెడ్డి, జయరాం, కేకేపీ రమణ, పి ఆర్ పి రమణ, రమణప్ప, మూర్తి, మూర్తి, రామాంజనేయులు తిరుపాలు రామప్ప, మధుసూదన్ రెడ్డి, రాజారెడ్డి, గోవిందునాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మడకశిర నగర పంచాయతీ అభివృద్ధి

**-రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు.**

**- నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



**మడకశిర,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మడకశిర నగర పంచాయతీ రెండు కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెదేపా జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిన అభివృద్ధి పనుల పురోగతి గురించి ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి చర్చించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంజూరైన రెండు కోట్లతో మడకశిర పట్టణం వార్డులలో అవసరమున్న చోట రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టాలనీ మున్సిపల్ అధికారులకు ఆయన సూచించారు. గత వైసిపి ప్రభుత్వం లో తాజ్ క్లినిక్ రోడ్డు వేయకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పట్టణ అభివృద్ధికి మంజూరైన నిధులతో తాజ్ క్లినిక్ రోడ్డు, పూలే విగ్రహం బురుజు రోడ్డు, 15 వ వార్డు , ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల కూసే బండ,11వ వార్డు , మారుతీ నగర్, మాళె రొప్పం, యాదవ కాలనీ , టైలర్ కాలనీ అదేవిధంగా పట్టణంలో అవసరమున్న వార్డులలో రోడ్లు, డ్రైనేజ్ పనులకు టెండర్లు పిలవాలన్నారు, పాత విద్యుత్ స్తంభాల మార్పు, కొత్త విద్యుత్ స్తంభాల కోసం ప్రతిపాదనలు పంపాలని విద్యుత్ అధికారులకు ఆయన సూచించారు, మున్సిపాలిటీ లో అత్యవసరం ఉన్నచోట నీటి సమస్య విద్యుత్ డ్రైనేజ్ వంటి పనులకు రాజీ పడకుండా కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ ,వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ,ప్రభావతి హనుమంతు, కౌన్సిలర్లు ఉమాశంకర్,బలరాం సావిత్రమ్మ,సుజాతమ్మ,మేఘన రమేష్, శ్రీనివాసులు ఓబులమ్మ, సుధాకర్ నాయక్,పార్వతమ్మ దాసప్ప, విక్రమ్ ప్రియాంక,సుభద్ర నాగేంద్ర, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెదేపా బలోపేతంకోసం కార్యకర్తలు ఉత్సాహంతో కృషి చేయాలి

**-మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయపాటి సుధాకర్ నాయుడు**
**-ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత**





రాప్తాడు మేజర్ న్యూస్ :తెదేపా పార్టీ బలోపేతం కోసం మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తల కృషి చేయాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయపాటి సుధాకర్ నాయుడు ఏడీసీసీ చైర్మన్ నెట్టం వెంకటేష్ అన్నారు సోమవారం స్థానిక తెదేపా పార్టీ కార్యా లయం లో బూత్ కన్వీనర్ గా పార్టీ కోసం ఉత్సాహంతో పనిచేసిన కార్యక ర్తలను గుర్తించి 120 మంది కార్యకర్తలకు ఉత్తమ కార్యక ర్తలుగా ఎంపిక చేసి ప్రశంసా పత్రాలను అందించి, అభినందించే కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకా లను ప్రజలకు వివరించి వాటిని పార్టీకి సంబంధించిన యాప్ లలో అప్లోడ్ చేయడం ఇలాంటి కార్యక్రమాలు చురుగ్గా చేయడం ద్వారా ప్రజలకు పార్టీని మరింత దగ్గర చేసే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో తెదేపా పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని గ్రామాల్లో వైకాపా నాయకులు తెదేపా పార్టీ సంక్షేమ పథకాలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాటిని తెదేపా కార్యకర్త ధీటుగా ఎదుర్కొని అభివృద్ధి కార్యక్రమాలతో వారికి సమాధానం చెప్పాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధ్యక్షుడు నారా యణస్వామి , జిల్లా ఉపాధ్యక్షుడు పరంధామ యాదవ్ ,మండల కన్వీనర్ పంపు కొండప్ప , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, కనుగానపల్లి మండల కన్వీనర్ పోతలయ్య ,రామగిరి కన్వీనర్ సుధాకర్ ,సొసైటీ చైర్మన్ గోపాల్ ,క్లస్టర్లు నారాయణస్వామి, రాము తదితర తెదేపా నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఏబీఆర్ ఆయకట్టు టీబీసీ ప్రాంతంలో హరీష్ బాబు పర్యటన

**తాగునీటిసాగునీటి సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశాలు**



తాడిమర్రి, మేజర్ న్యూస్ ;– రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పీఏబీఆర్ (పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్) ఆయకట్టు పరిధిలోని టీబీసీ (తాడిపత్రి బ్రాంచ్ కెనాల్) ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండల పరిధిలో ఉన్న ముచ్చుకుంట, రామాపురం, కునుకుంట్ల, చిల్లకొండపల్లి, పెద్దకోట్ల తదితర గ్రామాల్లో తాగునీటి మరియు సాగునీటి తీవ్ర కొరత నెలకొనడంతో, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను హరీష్ బాబు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన వెంటనే, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి, సంబంధిత శాఖ అధికారులతోముఖ్యంగా ఎస్.ఈ. పీ. సుధాకర్‌తోవిస్తృతంగా చర్చలు జరిపారు. తాగునీటి, సాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో అవసరమైన సాంకేతిక చర్యలు తీసుకుని, నీటి సరఫరాను క్రమబద్ధీకరించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామాల వారీగా అవసరాలను గుర్తించి, తక్షణ పరిష్కారంతో పాటు శాశ్వత పరిష్కారం అమలు చేయాలని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, "తాగునీరు, సాగునీరు ప్రజలకు అత్యంత అవసరం. నీటి కొరత వల్ల గ్రామాలు, రైతులు ఇబ్బందులు పడటం బాధాకరం. ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపే బాధ్యత ప్రభుత్వానిదే. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామాలకు నిరంతర నీటి సరఫరా జరిగేలా కచ్చితమైన చర్యలు తీసుకుంటున్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తాడిమర్రి మండల అధ్యక్షులు, ధర్మవరం రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, రామమోహన్, వైస్ ఎంపీపీ కృష్ణం నాయుడు, రామాంజనేయులు, ఆదినారాయణ, యల్లప్ప, కాటమయ్య, చంద్రబాబు నాయుడు, స్థానిక బీజేపీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా తెదేపా నూతన పార్లమెంట్ కమిటీ ఆత్మీయ పరిచయ సమావేశం

**-జిల్లా తెదేపా నూతన ఉపాధ్యక్షులు రత్నమ్మ కే నరసింహమూర్తి**



అమరాపురం మేజర్ న్యూస్ అమరాపురం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి ప్రస్తుతం నూతన శ్రీ సత్యసాయి జిల్లా కు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించడం తెలిసిన విషయమే. ఇందులో భాగంగా ఆత్మీయ పరిచయ సమావేశం జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి కమిటీ సభ్యులు, ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వారు హాజరై ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసినట్లు వారు ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా చేయడమే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని, హిందూపురం పార్లమెంటు కమిటీ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ పరిచయ కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుము మరియు శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్.రాజు అన్నారని వారి సూచనలు శిరసా వహించి పార్టీ అభివృద్ధికి మరియు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కంచుకోటగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే మన లక్ష్యం అని కే రత్నమ్మ నరసింహారెడ్డి తెలిపారు. అనంతరం ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జాతీయ కార్యదర్శి మంత్రి లోకేష్ బాబుకు, రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్ యాదవ్ కు, జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌కి వాల్మీకి ఉద్యోగ సంఘం ఘన సన్మానం



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన తలారి గౌతమి సోమశేఖర్ ని కళ్యాణదుర్గం నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. చైర్‌పర్సన్ స్వగృహంలో జరి గిన ఈ కార్యక్రమంలో ఆమెను శాలువాతో సత్క రించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు

**రాజకీయ ఎదుగుదలకు ప్రేరణగా నిలవాలి**

ఈ సందర్భంగా వాల్మీకి ఉద్యోగ సంఘం నేతలు మాట్లాడుతూ?వాల్మీకులు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.గౌతమి ఉన్నత పదవులను అధిరోహించి, సమాజంలో వాల్మీకి బిడ్డలకు ఒక ఆదర్శంగా ప్రేరణగా నిలవాలని కోరారు.?పట్టణ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తూనే, సామాజిక ఎదుగుదలకు కృషి చేయాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉపాధ్యాయ మరియు ఉద్యోగ సంఘం ప్రతినిధులు, నాయకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు
# సంద రాఘవ సోదరుల వితరణ



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: పరోపకారం చేయడంలో ఎల్లప్పుడు ముందుండే సంద రాఘవ ఆయన సోదరుడు సందా రవి కొందరు అయ్యప్ప స్వాములకు తామున్నామంటూ తమ వంతు సహాయం అందించారు. పట్టణంలోని చెన్నకేశవ పురానికి చెందిన కొందరు అయ్యప్ప స్వామి భక్తులు స్థానికంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పలువురు అయ్యప్ప స్వాములు సందా రాఘవ ను కలిసి అన్నదానం కోసం తమ వంతు సహకారం అందించాలని కోరారు. తక్షణమే తమ వంతు సాయంగా రూ.10000 అప్పటికప్పుడు అందజేశారు. సామాజిక సేవలో ముందు వరసలో ఉండే సంద రాఘవ సోదరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమల నాగరాజు పలువురు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

**... టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్**



రామగిరి మేజర్ న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ద్వారా ఎంతోమంది లబ్ధి పొందుతున్నారు. అలాగే కొత్త సంవత్సరం రాబోతున్న సందర్భంగా ఈ నెలలో డిసెంబర్ 31 వ తేదీని ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు రామగిరి మండల యువ నాయకుడు మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం చాలా ఆనందదాయకం అని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ కు మండల టిడిపి యువ నాయకుడు కుంటిమద్ది మారుతి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకునేందుకు వీలుగా డిసెంబర్ 31 నే పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# 31న కౌన్సిల్ అత్యవసర సమావేశం

**- మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాలు నందు ఈ నెల 31వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ అత్యవసర సమావేశమును నిర్వహి స్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో 2026-27 బడ్జెట్ చర్చించే అంశము ఉంటుందని తెలిపారు. తదుపరి పట్టణంలోని పలు సమస్య లపై చర్చించడం జరుగు తుందన్నారు. కావున కౌన్సిలర్లు సకాలంలో హాజరుకావాలని వారు తెలిపారు.

# యూటీఎఫ్ జిల్లా కార్యవర్గంలో గోరంట్లకు పెద్ద పీట





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** యూటీఎఫ్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశం మడకశిరలో విజయవంతంగా జరిగినది. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లా కమిటీలో గోరంట్ల మండలానికి చెందిన పి మురళి జిల్లా కార్యదర్శి గాను, టి కిష్టప్పను ఆడిట్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు కెకె ప్రసాద్, మండల అధ్యక్షులు చాంద్ బాషా, సెక్రటరీ నగేష్, ట్రెజరర్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, రామాంజనేయులు, శ్రీధర్ రావు, రామచంద్రప్ప, సూర్యనా రాయణ రెడ్డి, ఆంజనేయులు, సురేష్, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రావెళ్ళ లక్ష్మీ నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు

**-లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్**



హిందూపురం మేజర్ న్యూస్: – నియోజకవర్గం లో మహిళా నేతగా ప్రజలకు అందుబాటులో ఉండే హిందూపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రావెళ్ళ లక్ష్మీ నాగరాజు పుట్టినరోజు సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ సోమవారం ఉదయం వారి నివాసంలో చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లేపాక్షి దుర్గమ్మ వారి తీర్థప్రసాదాలతో పాటు పసుపు కుంకుమ చీరను అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా అమ్మవారి పసుపు కుంకుమ అందజేయడంతో లక్ష్మీ నాగరాజు చైర్మన్ రమానందన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో మూడు స్వర్ణాలు సాధించిన శ్రియాన్ష్



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లులోని మాంటిస్సోరి స్కూల్లో 6వ తరగతి చదువుతున్న గోర్కల్ శ్రియాన్ష్ జిల్లా స్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభను ప్రదర్శించి మూడు స్వర్ణ పతకాలు సాధించాడు. 3వ అనంతపురం జిల్లా స్పీడ్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ 2025, 26 పోటీలు 28 డిసెంబర్ 2025 న తాడిపత్రిలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీలను స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్, అనంతపురం నిర్వహించగా, ఇవి ఆంధ్రప్రదేశ్ స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ కు అనుబంధంగా నిర్వహించబడ్డాయి. అండర్12 వయస్సు విభాగంలో పాల్గొన్న శ్రియాన్ష్ క్రింది ఈవెంట్లలో స్వర్ణ పతకాలు సాధించాడు. 400 మీటర్లు, స్వర్ణ పతకం 800 మీటర్లు, స్వర్ణ పతకం 1000 మీటర్ల, స్వర్ణ పతకం ఈ విజయంతో శ్రియాన్ష్ రాష్ట్ర స్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించాడు.శ్రియాన్ష్ తండ్రి జి.రఘు కుమార్, తల్లి జి. సుధా రాణి. ఈ విద్యార్థికి కోచ్ బి. సుబంజన్ శిక్షణ అందిస్తున్నారు. శ్రియాన్ష్ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలుపుతూ, రాష్ట్ర స్థాయిలో మరింత విజయాలు సాధించాలని ,మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యులైన పువ్వాడి శ్రీనివాసులు, నాగర్జున కర్ణాటకం, బండారు అనిల్ కుమార్ ,తాడూరు వంశీకృష్ణ , వీళ్ళ ఆధ్వర్యంలో హై స్కూల్ ఇన్చార్జ్ అయినటువంటి, పూజ రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందజేశారు.

## నూతన సంవత్సరంలో నూతన రెవిన్యూ డివిజన్ గా మడకశిర నియోజకవర్గం..




**మడకశిర రూరల్ న్యూస్:** త్వరలో 2026 నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం రోజు అమరావతిలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో నియోజకవర్గంలోని మడకశిర,గుడిబండ, అమరాపురం,రొళ్ల,అగళి,ఈ ఐదు మండలాలు కలిపి నూతన డివిజన్ ను ఏర్పాటు చేసేలాగా అధికారులు కేబినెట్ సమావేశంలో పేర్కొన్నారు. ఇంతకుముందు పెనుగొండ డివిజన్లో భాగంగా మడకశిర ఉండేది ఇప్పుడు నూతనంగా మడకశిర డివిజన్ కాబోతున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజలు ఈ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో కందుల విత్తనాలు కొని నష్టపోయాం : రైతు

### 24 కేజీలు కొని, లక్షలు మందులు కొట్టిన కాపు కాయలేదు? తాసిల్దార్ కార్యాలయంలో రైతు కన్నీరు మున్నేరుతో వినతి...



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రంలో కందుల విత్తనాలు కొని నష్టపోయామంటూ తాసిల్దార్ కార్యాలయంలో రైతు వెంకటేశులు డిప్యూటీ తాసిల్దార్ బసవ కుమార్ తో ఆవేదన వ్యక్తపరిచి వినతి పత్రం అందజేశారు. రూరల్ పరిధిలోని చాపరి గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే రైతు సర్వేనెంబర్ 140 లో గల ఐదు ఎకరాల భూమిలో పంట వేయడానికి పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 24 కేజీల కందులు కొనుగోలు చేసి, పంట సాగు చేశానని, పంట సాగు దిగుబడు రావడానికి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మందులు కొట్టిన, కందుల మొక్కలు పెరిగాయి కానీ, ఏమాత్రం కాపుకాయ లేదని డిప్యూటీ తాసిల్దార్ తో రైతు వెంకటేశులు కన్నీరు మున్నీరయ్యారు. తనకున్న 5 ఎకరాలు పొలంలో సాగు చేయడానికి అప్పుచేసి పంట పెట్టిన, ఆరు నెలలు గడిచినా కూడా కాపు రాకపోవడంతో తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చానని రైతు మేజర్ న్యూస్ వివరించారు. అమాయక రైతులకు కృషి విజ్ఞాన కేంద్రంలో నకిలీ విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రంపై సంబంధిత అగ్రికల్చర్ ఏడి, ఆర్డిఓ, తాసిల్దార్ , స్పందించి నాకు న్యాయం చేయాలని, అధికారులకు రైతు విజ్ఞప్తి చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా నష్టపోయిన నాకు నష్టపరిహారం చెల్లించాలని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం రైతు వెంకటేష్ అందజేశారు. సంబంధిత అధికారులు కృషి విజ్ఞాన కేంద్రం పై చర్యల చేపట్టకపోతే జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తానని రైతు మేజర్ న్యూస్ తో వాపోయారు.

## అక్రమ మట్టి మాఫియాను అరికట్టాలి

### - రాత్రింబవళ్లు అక్రమంగా మట్టి తరలిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనం లూటీ

### కొత్తపల్లివాసులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో రాత్రింబవళ్లు అక్రమంగా మట్టి తరలిస్తూ కోట్ల రూపాయలు ప్రజాధనం లూటీ చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ గ్రామస్తులు, వైసీపీ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సందర్భంగా మాగే చెరువు పంచాయతీలోని కొత్తపల్లి గ్రామ చెరువులో అక్రమంగా తవ్వకాలు చేపట్టి నా ప్రాంతాన్ని పరిశీలించారు. అక్రమంగా మట్టిని తరలిస్తూ కోట్లు లూటీ చేస్తున్న టీడీపీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ పెనుగొండ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఏ చెరువు చూసిన, ఏ కొండను చూసిన పిండి చేయడం అక్రమంగా మట్టిని తరలించడమే మంత్రి సవిత పనిగా పెట్టుకొన్నారంటూ మండిపడ్డారు. కొత్తపల్లి గ్రామంలో అయితే స్మశాన వాటిక కు వెళ్లే దారి కూడా తన సంపద కోసం చెరువులో ఉన్న దారిని అక్రమంగా సర్వేసినట్లు మండిపడ్డారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకు పోయిన వారు స్పందించుకపోవడం బాధాకరమన్నారు. మా చెరువులో అక్రమంగా మట్టిని తోలుతున్నారని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు విరాట్ చేస్తే గ్రామస్తులు పైనే అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వెంటనే రెవెన్యూ అధికారులు మట్టి మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ ఎదుట మట్టి మాఫియా పై ధర్నా చేపడతామని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు గజేంద్ర, నరసింహమూర్తి, వెంకటేష్, మేధారు శంకర, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, మాదన మంజునాథ్, వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ నరసింహమూర్తి, ఉప సర్పంచ్ వేణు, ఇమామ్ వలీ, ప్రతాప్, నరసింహమూర్తి, సోమందేపల్లి, గోరంట్ల, పరిగి మండలాల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మాగే చెరువు పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు కమిటీ అంకిత భావంతో పనిచేయాలి

### టిడిపి అధ్యక్షులు ఎంఎస్ రాజు



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లాను తెలుగుదేశంపార్టీకి కంచుకోటగా చేయడమే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని హిందూపురం పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు అయిన టిడిపి జిల్లా కమిటీ సభ్యులతో సోమవారం సాయంత్రం పుట్టపర్తిలో ఎమ్మెస్ రాజు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో తెలుగుదేశంపార్టీని బలోపేతం చేసేందుకు కమిటీ సభ్యులంతా తమవంతు సహాయ సహకారాలు అందించాలని,పార్టీ అధిష్టానం మనమీద పెట్టుకున్న నమ్మకాన్ని నూటికి నూరుశాతం నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎన్నో కష్టాలు, నిందలు, అవమానాలు ఎదుర్కొన్నటువంటి టీడీపీ కార్యకర్తలకు అందరం అండగా నిలవాలనీ,. వారిని అన్ని విధాలా ప్రోత్సహిస్తూ, పార్టీలో ముందుకు నడిపించాలన్నారు. తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే అధినేతలు అనే విషయాన్ని ఆచరణాత్మకంగా శ్రీ సత్యసాయిజిల్లాలో చేసి చూపించాలని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా నిలబడుతుందనే నమ్మకాన్ని కలిగించాలని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశంపార్టీ నాయకులకే చెప్పుకునేలా ఒక స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించాలన్నారు. అధికారులు, ప్రజలకు మధ్య నాయకులు సమన్వయకర్తలుగా ఉండాలని,జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జోడెద్దుల బండిలా వేగంగా ముందుకు నడిపించేందుకు కష్టపడాలన్నారు.పార్టీకి చెడ్డపేరు వచ్చే విధంగా ఎవరూ వ్యవహరించకుండా జాగ్రత్తగా ఉండాలని, పార్టీని గ్రామ, మండలం, జిల్లా స్థాయిలో బలోపేతం చేసుకుంటూ పనిచేయాలని ఎంఎస్ రాజు అన్నారు.

## మన బూత్ - మన బాధ్యత



**తలుపుల, మేజర్ న్యూస్:** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల ప్రకారం మన బూత్ - మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కొటాల గ్రామం నందు పెద్దన్నవారిపల్లె సచివాలయ పరిధిలోని24,25,26,27,30 బూత్ ల పరిధిలోని గ్రామ కమిటీ సభ్యులతో మండల నాయకులు సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయి నాయకులలో మనో ధైర్యాన్ని నింపుతూ మీకు అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ, శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అండగా ఉంటారని తెలపడం జరిగింది. అదేవిధంగా బూత్ కమిటీ సభ్యులు వారి బూత్ ల పరిధిలోని గ్రామ సమస్యలను మండల కమిటీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారి సమస్యలను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను మండల అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కానటువంటి సమస్యలను ఎమ్మెల్యే తెలిపి పరిష్కరిస్తామని మండల కన్వీనర్ మేడా శంకర్ హామీ ఇవ్వడం జరిగింది. మన బూత్ – మనం బాధ్యత కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయి లో ఉన్నటువంటి కార్యకర్తల, గ్రామ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటానికి మంచి వేదికని ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలలో పార్టీ పట్ల అంకితభావం పెరుగుతుందని పలువురు వక్తలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ వీర భార్గవ రెడ్డి, జనరల్ సెక్రటరీ క్రిష్ణ , సింగిల్ విండో ప్రెసిడెంట్ ఓబులరెడ్డి, సర్పంచ్ లు సుదర్శన రెడ్డి, వెంకట నారాయణ, దేవేంద్ర, చెరువు కమిటీ ఛైర్మన్ రాజా రెడ్డి, మాజీ జనరల్ సెకరెట్రి జయ చంద్ర, బిసి సెల్ గంగరాజు, మాజీ సర్పంచ్ రామ్మోహన్, క్లస్టర్ ఇంచార్జ్ నారాయణ రెడ్డి,మాజీ తెలుగు యువత అధ్యక్షుడు లోకేశ్వర, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం రమణ, విశ్వనాథ రెడ్డి, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా దిశా నిర్దేశం చేయాలి...

### స్టేట్ అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి ప్రణాళిక పై సమీక్ష..



**రామగిరి మేజర్ న్యూస్:** పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాలి అని విజయవాడ స్టేట్ అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎస్ సలీం భాష పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం నందు గల ఆదర్శ పాఠశాలను స్టేట్ అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎస్. సలీం బాషా ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 100 డేస్ యాక్షన్ ప్లాన్ తీరును ప్రిన్సిపల్ సర్వేశ్వరి తో కలిసి ఆయన పరిశీలించారు . పదవ తరగతి విద్యార్థుల నోటు పుస్తకాలని పరిశీలించారు . పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలి అని సూచించారు .ఆరవ తరగతి విద్యార్థుల రీడినెస్ కార్యక్రమంను కూడా పరిశీలించారు . తదుపరి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి వారి పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు .ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ సర్వేశ్వరీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికే..రెవిన్యూ క్లినిక్స్!!.

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**





పుట్టపర్తి. మేజర్ న్యూస్: – శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతోందని ఇందులో భాగంగా రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. వేగవంతంగా రెవిన్యూ సేవలు అందించడమే లక్ష్యంగా భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి వినూత్న రీతిలో "రెవిన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. రెవెన్యూ డివిజన్ వారీగా జిల్లాలోని అన్ని మండలాలకు మాత్రమే ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేశారు. ప్రతి నాలుగవ సోమవారం జిల్లా కేంద్రంలో ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు.మిగతా వారాల్లో డివిజన్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించాలని ముఖ్యమంత్రి సూచించిన మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందనీ, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు ప్రభుత్వం నుంచి అందాయన్నారు. ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో తాసిల్దార్లు, ఆర్డీవో ఒకే చోట ఉండి, రికార్డులన్నింటిని సిద్ధంగా ఉంచుకొని, ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు అర్జీదారున్ని కూర్చోబెట్టి సావధానంగా విని డిజైనర్ కార్డులు పరిశీలించాల్సి ఉంటే అక్కడే పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. అర్జీదారులకు ఏదైనా తెలియక కోర్టుకు వెళ్లాలన్నా కూడా జిల్లా లీగల్ సెల్ వాళ్ళని సంప్రదించి ఇద్దరు ప్యానెల్ సభ్యులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని,వారి ద్వారా సివిల్ కోర్టు కేసులను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

**మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్:-** మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మీసేవ ఏపీ సేవల ద్వారా అందించే సర్వీసులు అన్నీ వాట్స్అప్ ద్వారా ఫోనులోనే పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రజల అవగాహన కోసం నేడు ' మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్' కౌంటర్ కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, దాని ద్వారా కూడా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామ న్నారు.

**వన్ బి రికార్డు అందజేత:-** 20 సంవత్సరాలు నుంచి పరిష్కారం కాకుండా ఉన్న భూమి విస్తీర్ణం సమస్య కు అక్కడికక్కడే పరిష్కారం చూపి 1బి రికార్డును సంబంధిత అర్జీదారుకు కలెక్టర్ అందజేశారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పుట్లూరు రైతులు ఆందోళన చెందవద్దు..ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



పుట్లూరు,మేజర్ న్యూస్ :తుంపెర డీప్ కట్ వద్ద ధర్మవరం ప్రాంతానికి చెందిన కొందరు రైతులు, అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా కాలువను తెంచి నీటిని తరలించేందుకు ప్రయత్నించడం జరిగింది. ఒక వైపు మన ప్రాంత రైతులు, మరో వైపు కూడా రైతులే ఉన్న పరిస్థితిలో సమస్యలను సామరస్యంగా, పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. అయితే ఈ విధమైన దౌర్జన్య చర్యలు ఏమాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్పష్టం చేశారు.ఈ ఘటనను వెంటనే గమనించిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ లతో, హెచ్.ఎల్.సి ఎస్పీ తో తక్షణమే మాట్లాడి, తుంపెర డీప్ కట్ 72వ కిలోమీటర్ వద్ద అక్రమంగా నీటిని తరలిస్తున్న మార్గాన్ని మూసివేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధర్మవరం ప్రాంత రైతులు కూడా సామరస్యంగా ఆలోచించి సుబ్బరాయ సాగర్‌కు వెళ్లే నీటిని అక్రమంగా మళ్లించకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల మధ్య విభేదాలు కాకుండా ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.అలాగే పుట్లూరు రైతులు మరియు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి హక్కులను పరిరక్షించేందుకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు.

# కూటమి నేతలు చెప్పిందే వేదంగా పాటిస్తున్న కమిషనర్

### నగరపాలక పరువు కాపాడేలా చర్యలు తీసుకోండి
### కలెక్టర్ ను కోరిన మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మేజర్ న్యూ స్, అనంతపురం నగరంలో కూటమి నేతలు చెప్పిందే వేదంగా నగర కమిషనర్ పాటిస్తూ అవినీ తిని ప్రోత్సాహ స్తున్నారని మీరు చొరవ తీసుకుని నగరపాలక సంస్థ పరువు కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ను మేయర్ మహమ్మద్ వసీం కోరారు.జిల్లా కలెక్టర్ ఆనంద్ ను మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్,ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు లతో కలసి సోమవారం కలెక్టరేట్ లో కలిసి నగరపాలక సంస్థలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి,కమిషనర్ నిర్లక్ష వైఖరి తదితర అంశాలపై పిర్యాదు చేశారు.అనంతరం మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఓవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాది మంచి పరిపాలన ,వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాము అని చెపుతుంటే అందుకు భిన్నంగా నగర కమిషనర్ నగరాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారునగరంలోని శారదా నగర్ లో ఉన్న కనకదుర్గ 2024లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని,ఆమెకు వారసులు ఎవరూ లేరనే ఉద్దేశంతో ఆ ఆస్తిని కాజేసేందుకు కొందరు కుట్ర పన్నారన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆమె ఆస్తిని కాజేయాలనే ఉద్దేశంతో శకుంతల అనే పేరు మీద వీలునామా రాసినట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి శకుంతల అనే ఆమె శేఖర్ కు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ చేయించినట్లు డాక్యుమెంట్లు చేయిం చారన్నారు. కనకదుర్గ కుటుంబ సభ్యులు వచ్చి కమీషనర్ బాలస్వామికి పిర్యాదు చేయడం,వివాదం పెద్దది కావడంతో మళ్లీ ఆమార్పు చేసిన పేరును రద్దు చేసి మొదటి పేరు కనకదుర్గ పేరును తిరిగి చేర్చారన్నారు.ఇంత జరుగుతున్నా కమిషనర్ పట్టించుకోకుండా నిద్రపోతున్నారా అని ఆయన ప్రశ్నించారు. నగరంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని,ఇదేమిటని సిబ్బందిని తాము అడిగితే ట్రాక్టర్ లకు 8,10 లీటర్లకు మించి డీజల్ ఇవ్వడం లేదని చెపుతున్నారని,డీజల్ కూడా ఇప్పించలేని అసమర్థతలో కమిషనర్ ఉన్నారని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు చంద్రలేఖ, రాజేశ్వరి,జయలలిత, లావణ్య,ఇషాక్, చంద్రమోహన్ రెడ్డి,కమల్ భూషణ్ రహంతుల్లా ,శ్రీనివాసులు, నాయకులు దాదు,కుళ్ళాయి స్వామి, దాదా ఖలం దర్, శ్రీనివాసులు పవన్ ,వినిత్,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసిన నిందితులకు బహిరంగంగా కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు



హిందూపురం మేజర్ న్యూస్:– హిందూపురంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ దారుణ హత్యకు పాల్పడిన ఎనిమిది మంది నిందితులను పోలీసుల అరెస్ట్ చేశారు. పట్టణంలో మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిందితులను పట్టణం లో పోలీసులు ఊరేగించారు. గత నాలుగు రోజుల క్రితం అంబేద్కర్ సర్కిల్ లో ఉన్న సాయి కిరణ్ బెట్టింగ్ సెంటర్లో కర్ణాటక కు చెందిన మహిపాల్ అనే వ్యక్తి దారుణ హత్య గురయ్యాడు. బెడ్డింగ్ సెంటర్ నిర్వాహకులు హత్య సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు. 8 మంది నిందితులను ఈ సంఘటన పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన పై సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ లు రాజగోపాల్ నాయుడు, కరీం, జనార్ధన్, ఎస్ ఐ శ్రీధర్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. నిందితుల వివరాలను సి ఐ రాజగోపాల్ నాయుడు వెల్లడించారు. సీఐ మాట్లాడుతూ హత్యకు గురైన మహిపాల్ బెడ్డింగ్ సెంటర్లో నాలుగు రోజుల క్రితం బస చేశాడు.పెనుకొండకుచెందిన వాసు అనే వ్యక్తి ఇతను బెడ్ పక్కనే బస చేశాడు. వాసు ఫోను కనబడకపోవడంతో మృతుని గట్టిగా మందలిచ్చాడు. చివరకు ఫోన్ కనబడకపోవడంతో బెడ్డింగ్ సెంటర్లో ఉన్న సురేష్ అనే వ్యక్తితో కలిసి పట్టణానికి చెందిన మరో ఆరు మందిని జత కలుపుకొని మద్యం సేవించి మృతునిపై గొడవకు దిగారు . ఫోన్ కోసం మహిపాల్ ని పట్టణంలో పలు చోట్ల తిప్పారు. చివరికి బెడ్డింగ్ సెంటర్ తీసుకొచ్చి ఫోన్ కోసం దారుణంగా చిత్రహింసలు పెట్టి కొట్టారని చివరకు హత్య చేశారని సిఐ రాజగోపాల్ నాయుడు తెలిపారు. 8మంది నిందితులను కోర్టుకు హాజరు హాజరు పరుస్తున్నట్లు సీఐ తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిందితులను ఊరేగించినట్లు తెలిపారు.





10 వ తరగతి విద్యార్థులకు నిర్వస్తున్న 100 రోజుల ప్రణాళిక అమలును జిల్లా పరిషత్ హై స్కూల్ పాపంపేట అనంతపురం రూరల్ మండలం లో డీఈ ఓ ప్రసాద్ బాబు సోమవారం పరిశీలించారు.

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

# బుల్లెట్ లింగమయ్యను సన్మానించిన ఎంపీ



తాడిపత్రి, మేజర్ న్యూస్: మహర్షి వాల్మీకి సేవాదళ్ నాయకులు బుల్లెట్ లింగ మయ్య ని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సన్మానించినట్టు తెలిపారు. శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందుకు ఆదివారం ఈ సన్మానం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే రవిశంకర్, వాల్మీకి లవ కుమార్, అఖిల్, పామిడి సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, గంగరాజు, ఆది కలిసి అభినందన తెలియజేశారు.

# మాదక ద్రవ్యాల వినియోగం దేశ ప్రగతికి విఘాతం

**మాదక ద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి**
**మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలి**






గోరంట్ల, మేజర్ న్యూస్ : మాదక ద్రవ్య వినియోగం దేశ ప్రగతికి విఘతం అని పలువురు వక్తలు అన్నారు. స్థానిక వాసవి మహల్ నందు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మత్తు పదార్దాల వ్యతిరేక అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల ఎస్పివిఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎస్ ఎ పి ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఏ ఎన్ కె డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు ఐటీఐ కళాశాల విద్యా ర్థులతో పాల్గొన్నారు. తొలుత బస్టాండ్ నందు మానవహారం ఏర్పాటు చేసి అక్కడి నుండి వాసవి మహల్ వరకు ర్యాలీగా డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు, మాధకద్రావ్యాలు మత్తు వ్యాసనాలు, మత్తుతో చేసుకోకండి జీవితాన్ని చిత్తు, మాధాకద్రవ్యాల వినియోగం దేశ ప్రగతికి విఘాతం అని నినాదాలు ఇచ్చారు. క్రేడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా డిఎస్పీ నరసింగరావు విచ్చేయగా క్రియేటర్ కృష్ణ, ఈగల్ టీమ్ ఎస్పై శ్రీహరి, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ భక్తవత్సలం, చిలమత్తూరు ఏంఈఓ సల్మాన్ రాజు, జగదీశ్ టీచర్ అతిథులుగా హాజరయ్యారు. సురేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్దాల జోలికి వెళ్లకుండా జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువు మీద శ్రద్ధ పెట్టి చదివి ఉన్నత స్థాణాలను అధిరోహించాలని డిఎస్పీ నరసింగప్ప విద్యార్థులకు సూచించారు. అలాగే ఎక్కడయినా మాదకద్రవ్యాలు ఎవరయినా వాడుతున్నట్టు తెలిసినా లేక అమ్ముతున్నట్లు తెలిసినా 1972 నెంబర్ కు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ వినియోగిస్తూ పట్టుబడినా అమ్ముతూ పట్టుబడినా చట్టాలు చాలా కఠినంగా ఉంటాయాన్ని అలాగే బాల్యవివాహాలు నేరమని ఒకవేళ ఆలా ఎవరయినా చేస్తుంటే సమాచారమవ్వాలని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా కానీ లేదా 1972 నెంబర్ కి గానీ తెలియజేయాలని తెలిపారు. మోటివేషనల్ స్పీకర్ క్రియేటర్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పైనా మెరుగులు, హంగులు ఆర్భాటాలు కాకుండా తల్లిదండ్రులు మీపై ఉంచుకున్న ఆశలను ఆశయాలను నెరవేర్చే విధంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అక్కడికి వచ్చిన వారందరితో మత్తు పదార్దాలు, ఆల్కహాల్, పొగాకు, గంజాయి వంటి వాటి జోలికి వెళ్లనని తల్లిదండ్రులు మాపై ఉంచుకున్న ఆశలను నెరవేరుస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, శివప్ప నాయక్, రామాంజనేయులు, అజాద్, అరవింద్, బాల మోహన్, సుధాకర్, బాబు, నరసింహులు, ఆదినారాయణ, పీరే నాయక్, అజీమ్ బాషా, ఆర్యవైశ్య పెద్దలు బలరాం గుప్తా, నందగోపాల్ గుప్తా, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రకాష్, నంజుండ, నరేష్, రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన డా.వెంకట శివారెడ్డి దంపతులు




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎగువ గంగంపల్లి ఉన్న ప్రాథమిక పాఠశాలలో కీర్తిశేషులు గంగంపల్లి చెన్నారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు డాక్టర్ గంగంపల్లి వెంకట శివారెడ్డి, వారి సతీమణి ప్రేమలతరెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు బహుమ తులు అందజేశారు. విద్యలో మంచి ప్రతిభ కనపరిచిన గణేశ్వర్, నందకిషోర్ మరియు పూజితశ్రీ లకు నగదు బహుమతిగా రూ.1200లతో పాటు మెమెంటో అందజేశారు. అదే విధంగా మిగిలిన చిన్నారులకు అందరికి పెన్, పెన్సిల్, షార్నర్ స్కెచ్ పెన్, ఏరాజర్ కిట్ తో పాటు బహుమతులు అందజేశారు. రాబోయే ప్రతి సంవత్సరం విద్యలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మేమెంటో అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను తెలియపరుస్తూ చదువుకోవడం వల్ల ఉన్నతమైన శిఖరాలను అధిరోహించవచ్చు అని తన జీవితా అనుభవాలను పిల్లలతో పంచుకోవడమైనది. వెంకట శివారెడ్డి వారి ప్రేమలత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి సౌకర్యాలు కల్పించబడినవి వీటిని సద్వినియోగం చేసుకుంటూ చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని విద్యా ర్థులకు తెలియజేశారు. పాఠ శాల ఉపా ధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి బహు మతులు ప్రధా నం చేసినందుకుగాను దాతలకు శాలువా పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థి ప్రస్తుత ఉపాధ్యాయుడు గంగా పల్లి గంగిరెడ్డి మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలకు భవిష్యత్తులో తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి చెన్నమ్మ, ఉపాధ్యాయులు నిషార్ అహ్మద్, పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత ఉపాధ్యాయులు గంగా పల్లి గంగిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై జనవరి 8న ఎమ్మార్వో కార్యాలయం వద్ద మహా ధర్నా

**ఏపీ రైతు సంఘం పిలుపు**



ప్రతాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలంలోని రైతు సమస్యల పరిష్కారం కోసం జనవరి 8వ తేదీన ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం మండల కమిటీ పిలుపునిచ్చింది. సాయిబాబా గుడి ఆవరణంలో ఏపీ రైతు సంఘం మండల కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని దాదాపు 30 గ్రామాలలో రైతులు వివిధ రకాల పండ్ల తోటలను సాగు చేస్తున్నారని తెలిపారు. అయితే ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఏ గ్రామంలోనూ కనీసం చెక్‌డ్యామ్‌లు నిండని పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జనవరి 8వ తేదీన మండల కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని మండల కమిటీ నిర్ణయించిందన్నారు. కావున ప్రతి గ్రామంలోని రైతు సోదరులు పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు రాజ శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ, ఈసారి అయినా మండలంలోని అన్ని చెరువులను కుడి కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నీటితో నింపి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం సభ్యులు గంగాధర్, కుసుకుంట్ల రాజ శేఖర్ రెడ్డి, శంకర్, రామకృష్ణారెడ్డి, కోశాధికారి రామలింగారెడ్డి పాల్గొన్నారు.

# ఏపిటిఎఫ్ 2026 క్యాలెండర్లు, డైరీలు విడుదల




యాడికి, మేజర్ న్యూస్ : స్థానిక ఎంఆర్సి నందు ఏపిటిఎఫ్ ( ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ) 2026 సంవత్సరానికి సంబంధించి క్యాలెండర్లు డైరీలు మండల విద్యాధికారులు కాసెప్ప సీతారామాంజనేయులు చేత ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 1947లో ఆవిర్భవించి ఇప్పటికీ ఉపాధ్యాయ సమస్యల పట్ల రాజీ లేని పోరాటాలను కొనసాగిస్తూ ఎన్నో ఉద్యమాలను చేపట్టి "బాధ్యతలకు నిలబడు హక్కులకై కలబడు" అనే నినాదంతో ముందుకెళ్తున్న సంఘం ఏపీటేఫ్ అని పేర్కొనడం అయినది. ఈ సందర్భంగా విద్యాధికారులకు డైరీలను అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు నూర్ మహమ్మద్, రామంజి, జిల్లా కౌన్సిలర్ నబి రసూల్, సంఘ సభ్యులు రవికుమార్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, రామాంజనేయులు, జయరాం రెడ్డి పాల్గొనడం అయినది.

# యోగి వేమన జయంతి సందర్భంగా కవుల సన్మానానికి ఆహ్వానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ మరియు జి ఎమ్ ఎస్ గ్యాలరీ సంయుక్తంగా యోగి వేమన జయంతి సందర్భంగా చేపడుతున్న శత కవుల ఆత్మీయ సత్కారని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు జరపుకోవాలని నిశ్చయించారు. పుర ప్రముఖుల చేత ఒకే వేదిక పైన వందమంది కవులకు మరియు స్థానిక పాత్రికేయ బృందానికి ఈ సందర్భంగా సత్కారం చేయాలని నిర్ణయించారు. కవులకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం జరపాలని జరుపుతున్నారు. శ్రీ యోగి వేమన జయంతికి ముందు రోజున ముఖ్య అథితుల చేత ఈ సత్కారం చేయబడును. ప్రాంతీయ బేధం రెండు రాష్ట్రాల కవులు కవయిత్రులు అందరూ ఇందులో పాల్గొనాలని కార్య నిర్వాహకులు తెలియపరిచారు. ఇందులో పాల్గొనడానికి పేరు నమోదు చేసుకోవాల్సిన రచయితలు నరెద్దుల రాజారెడ్డి 9666016636 నెంబర్ కు ఊరు జిల్లా పూర్తి పేరుతో రిజిస్టర్ చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. పూర్తి వివరాలు త్వరలో తెలియపరుస్తామని చెప్పారు. కార్య నిర్వాహకులు నరెద్దుల రాజారెడ్డి, టివి రెడ్డి, జిఎమ్ సురేష్, సుధాకర్ రెడ్డి, ఈ సందర్భంగా తెలియపరిచారు.

# రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కంప చెట్లను తొలగించండి..

**.రైల్వే స్టేషన్ మాస్టర్ కు టూ టౌన్ సీఐ రెడ్డప్ప వినతి పత్రం అందవేత.**



ధర్మవరం రూరల్ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల యందు అధికంగా కంపచెట్లు, హైడ్ అవుట్ ప్లేసెస్ వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహనాయుడుకు టూ టౌన్ సిఐ రెడ్డప్ప వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గంప చెట్లు హైడ్ అవుట్ ప్లేసెస్ ఉండటం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. కావున ప్రజలకు, ప్రయాణికులకు, ఉద్యోగులకు భద్రత కల్పించాలని, వెంటనే లైటింగ్ వ్యవస్థ సీసీ కెమెరాలు అమర్చవలసినదిగా వారు తెలిపారు. స్పందించిన రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహా నాయుడు మాట్లాడుతూ ఉన్నతాధికారులకు తమ సమస్యను తెలిపి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

# బిటెక్ విద్యార్థి ఆత్మహత్య

**ఒక్కగానొక్క కుమారుడి మృతి.. కళ్లముందే కూలిపోయిన తల్లిదండ్రుల కలలు**




కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది కోటి ఆశలతో జీవితాన్నే తన కుమారుడి భవిష్యత్తుగా మలచుకున్న ఆ తల్లిదండ్రుల ప్రపంచం ఒక్కసారిగా చీకట్లో మునిగిపోయింది. అల్లారుముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కుమారుడు చరణ్ ఇక లేడన్న నిజం, వారి గుండెలను చీల్చేసింది. అనంతపురం జిల్లా కంబదూరు మండలం కర్తనపర్తి పంచాయతీ గూళ్యం గ్రామానికి చెందిన కమ్మ గోవిందు, సునీత దంపతుల కుమారుడు చరణ్ (19) సోమవారం ఉదయం పొలంలో చెట్టుకు ఉరేసుకుని మృతి చెందడం గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఇద్దరు కుమార్తెలు, ఒక్క కుమారుడు కుటుంబానికి ఆశలన్నీ చరణ్‌పైనే. అనంతపురంలోని పీవీకే కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ చదువులో చురుకుగా, స్నేహశీలిగా ఉండేవాడు. భవిష్యత్తుపై ఎన్నో కలలు కంటూ ముందుకెళ్తున్న యువకుడు. ఇటీవల గ్రామంలో సుబ్రమణ్య స్వామి సృష్టి పండుగ సందర్భంగా ఇంటిల్లిపాది కలిసి సంతోషంగా గడిపారు. పండుగ సందడి మధ్య క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని విజేతగా నిలిచి మిత్రులతో ఆనందం పంచుకున్న చరణ్, ఇలా అకస్మాత్తుగా మృతి చెందడం అందరినీ షాక్‌కు గురిచేసింది. ఏం జరిగిందో ఎవరికీ అర్థం కాని పరిస్థితి. క్షణికావేశంలోనే జీవితానికి ముగింపు పెట్టుకున్నాడా అన్న ప్రశ్నలకు సమాధానాలు లేవు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న తల్లిదండ్రులు, కన్నీరుమున్నీరై కుమారుడి శరీరాన్ని చూసి బోరున విలపించారు. "మా కొడుకు లేకుండా మేమెలా బ్రతుకుతాం?" అన్న తల్లి ఆర్తనాదాలు అక్కడున్న వారిని కంటతడి పెట్టించాయి. చరణ్ మృతితో గ్రామమంతా నిశ్శబ్దంగా మారింది. స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. కంబదూరు పోలీసులు కేసు నమోదు చేసి కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టకు పంపినట్లు ఎస్సై లోకేష్ మీడియా తెలియజేశారు.:

## ఆక్రమణలు తొలగించి సౌకర్యవంతమైన
# దారిని ఏర్పాటు చేయండి

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలోనే రైల్వే స్టేషన్ రోడ్డు ఆక్రమణలను తొలగించి ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు మున్సిపల్ ఆఫీస్ ముందు సోమవారం ధర్నా నిర్వహించి మున్సిపల్ మేనేజర్ రాధకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. పట్టణం విస్తారంగా పెరిగింది దానికి అనుగుణంగా రహదారులు వెడల్పు కాలేదు చాలా చిన్నగా రహదారులు ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రధానంగా రైల్వే స్టేషన్ కు వెళ్ళు రహదారి ఆనుకొని ఈ మధ్యకాలంలో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేశారని దీనివలన షాపింగ్ మాల్స్ యజమానులు దాదాపుగా 10 నుంచి 15 అడుగులు దారిని ఆక్రమించి స్లోపు ఫ్లోరింగ్ ఏర్పాటు చేయడం అలాగే భారీ గేట్స్ రోడ్డుకి అడ్డంగా పెట్టడం పెద్ద పెద్ద ఏనుగుల బొమ్మలు పెట్టడం వలన నిరంతరం ఈ దారి వెంబడి ప్రయాణించే ప్రజలకు, రైల్వే స్టేషన్ కు వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నదని తెలిపారు. ప్రమాదాలు కూడా



ఎక్కువ జరుగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని రోడ్డు అక్కడక్కడ గుంతలు పడి ఉన్నాయని అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ వెళ్లాలన్న రైల్వే స్టేషన్ కు ప్రజలు వెళ్లాలన్న ట్రాఫిక్ సమస్యలు తలెత్తి పది నిమిషాలలో వెళ్ళాల్సినటువంటి దారి అర్ధగంట గంట సమయం పడుతుందని పేర్కొన్నారు. కావున మున్సిపల్ అధికారులు ఈ రోడ్డు నందు అలాగే పట్టణంలో ప్రధాన రోడ్లలో ఉన్నటువంటి ఆక్రమణలను తొలగించి ప్రజలకు విశాలవంతమైన రహదారులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ షాపింగ్ మాల్స్ దగ్గరే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, కసాపురం రమేష్, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు జ్యోతి, షాషు, ఈరన్న, చిన్న, సరస్వతి, పరుశురాం, నాగరాజు, కర్ణ రాజు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఇన్చార్జ్ తహసిల్దార్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలను తహసిల్దార్ మోహన్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, ఐసిడిఎస్ సూపర్, బీసీ హాస్టల్ వార్డెన్ ఉష తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజల సమస్యలను పరిష్కరించండి

**- రూరల్ మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాలు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల ప్రజలు సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మన్నీల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ, రాచానుపల్లి గ్రామంలో రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్, అక్కంపల్లిలో రూరల్ మండల కార్యదర్శి ఏం నరేష్, సోమలదొడ్డిలో మండల సహాయ కార్యదర్శి జి దుర్గాప్రసాద్, ఐజి నగర్, కకలపల్లి పంచాయతీ లో పోతులయ్య, పూల కుంటలో రైతు సంఘం వన్నా రెడ్డి, ఆకుతోటపల్లిలో మహిళా సమాఖ్య పద్మావతి, ఓబులేసులు సిపిఐ నాయకులు కార్యకర్తలతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. మండలంలో అనేక గ్రామాలలో రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నారని, రైతులను ఆదుకోవాలని, ఉద్యాన శాఖ అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో 50 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లను పంపిణీ చేయాలని, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను పంపిణీ చేయాలని, రేషన్ పంపిణీలో మండలంలోని కొందరు డీలర్లు తూకాలల్లో బియ్యం తక్కువగా వేస్తూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని, గ్రామాలలో సిసి రోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ధనుంజయ్, శ్రీకాంత్, శారద, రాము, రెడ్డప్ప, నారాయణస్వామి, వెంకటరాముడు, సూరి, అజయ్, ఓబులేసు, కుల్లయప్ప తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ. చిన్న రాయుడును సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** ఉసురు బ్రహ్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ సూచనలతో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు. కొత్తపల్లి గోవిందు , గుమ్మగట్ట మండల అధ్యక్షులు బి టి పి సురేష్, మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహేష్, సీనియర్ నాయకులు పి డి వన్నూరప్ప, తదితరులు పాల్గొనిగుమ్మఘట్ట మండల ఎస్ ఐ చిన్నరాయుడు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ గా చిన్న రాయుడు బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ని సన్మానించిన కాంట్రాక్టర్ దురుగేష్



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండల పోలీస్ స్టేషన్ లో ఇటీవలే ఎస్.ఐ గా భాధ్యతలు స్వీకరించిన చిన్న రాయుడు ఇక్కడ పని చేస్తున్న ఈశ్వరయ్యను వీఆర్‌ కు పంపగా కుందుర్పి మండలం లో పనిచేస్తున్న చిన్నరాయుడు ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎస్ ఐగా బాధ్యతలు చేపట్టిన చిన్న రాయుడుకు పోలీసు స్టేషన్ లో కాంట్రాక్టర్ దురుగేష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. నూతనంగా ఎస్సై బాధితులు స్వీకరించి నందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ చిన్న రాయుడు కి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో పాపారాయుడు కూరాకుల సన్నన్న, పాల్గొన్నారు.

# మృత్యువులోనూ విడదీయని బంధం

**ఆసుపత్రిలో తల్లి మృతి, రోడ్డు ప్రమాదంలో శిశువు మృతి...**

**డ్రైవర్ అతివేగం కారణంగా మహాప్రస్థానం వాహనానికి రోడ్డు ప్రమాదం**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మృత్యువులో కూడా విడదీయనిబంధంగా నిలిచిన తల్లి మృతిచెందిన గంటల వ్యవధిలో పుట్టిన శిశువు మృత్యువు ఒడిలోకి చేరుకున్న హృదయ విదారకమైన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం బసనపల్లి ఆటోనగర్ లో నివాసమున్న ఖలీమ్, నజ్మా ప్రసవం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ కాన్పు అయిన అనంతరం తల్లికి రక్తం తక్కువగా ఉన్నదని మెరుగైన వైద్యం కు అనంతపురం వెళ్లాలని సూచించారు. అనంతపురంలో చికిత్స పొందుతూ తల్లి నజ్మా మృతి చెందింది. ఈ క్రమంలో మృతదేహాన్ని మహాప్రస్థానం వాహనం లో హిందూపురానికి తరలించారు. మరొక వాహనంలో శిశువు భర్త కలీం మరికొంతమంది బంధువులు హిందూపురం వెళుతున్నారు. పెనుకొండ సమీపంలోని 44 జాతీయ రహదారిపై రోడ్డు ముందుగా వెళుతున్న లారీని వేగంగా ఢీకొన్న ఘటనలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో శిశువు మృతిచెందగా పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే తల్లి చనిపోయిన కొన్ని గంటల వ్యవధి లోనే శిశువు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం తీవ్ర దిగ్భ్రాంతిని కుటుంబ సభ్యుల మధ్య మిగిల్చింది. తల్లి శిశువు మృత్యువాత పడడంపై పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పెనుగొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి చెన్న రాయుడు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సిపిఐ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి బి చెన్న రాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్లో కంది పంటను నూర్పిడి చేసి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న రైతులతో ఆయన కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెన్న రాయుడు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ లో అత్యధికంగా 1.35 లక్షల హెక్టార్లలో రైతులు కంది పంట సాగు చేశారని తెలిపారు. పంట దిగుబడులు చేతికి అందిన తర్వాత కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో దళారులకు కంది దిగుబడులను తక్కువ ధరకే రైతులు విక్రయిస్తున్నారని గుర్తు చేశారు. కంది దిగుబడులను క్వింటాల్ రూ. 8వేలకు జనవరి రెండో వారం తరువాత కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. 95 శాతం మంది రైతులు కంది పంటను నూర్పిడి చేసి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉంచారని చెప్పారు. అయితే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. ఉరవకొండ, వజ్రకరూర్, విడపనకల్లు మండలాల్లో రైతులు విపరీతమైన చలిలో కంది పంటను పొలాల్లో నిల్వ చేశారని, మరి కొంతమంది రైతులు తక్కువ ధరకే మధ్య దళారీలకు కంది పంటలు విక్రయించి నష్టపోతున్నారని వాపోయారు. ఎక్కువ శాతం మంది రైతులు అమ్ముకున్న తర్వాత కొనుగోలు చేయాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కాలయాపన చేస్తున్నట్లు ఆరోపించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి నిజంగా ప్రేమ ఉంటే ఏమాత్రం జాప్యం లేకుండా తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి నిబంధనలు పెట్టకుండా క్వింటాల్ రూ. 8వేళ్లతో కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన తర్వాత ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే రైతుల బ్యాంకు ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

## అనర్హులను తొలగించి అర్హులకు
# గృహం మంజూరు చేయండి



**నార్పల మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. మండల పరిధిలోని భూమి సర్వే నెంబర్ 11/3ఏ లో దాదాపుగా 9.68 సెంట్లు ఉన్నది. అయితే గతంలో ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి అర్హులకు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వడం లేదు. ఈ సర్వే నెంబర్ లో పెద్ద పెద్ద భూస్వాములు ఎటువంటి ఆధారం లేకపోయినా గృహం కట్టడం జరిగినది. అందులో కొంతమంది గుణాది వేసి అమ్మడం జరుగుతుంది. అంతేకాకుండా సర్వే నెంబర్ 97.2 ఇందిరమ్మ కాలని లో ఇదే పరిస్థితి నెలకొని ఉందని పలుమార్లు తహసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేకపోయింది. ఈ రెండు సర్వే నెంబర్లలో అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని మరొకసారి కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో టి నారాయణస్వామి, గంగాధర, సుధాకర్ , పెద్ద పెద్దయ్య, .లలితమ్మ ,సూరి ,నారాయణప్ప , తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ విధానాలతో ప్రపంచ స్థాయిలో ..

# భారత్ ప్రతిష్ట పెరుగుతోంది

**ఎన్ఆర్ఐ ఇంజనీర్ సాయి కిషన్**

**జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సమక్షంలో పార్టీ సభ్యత్వం స్వీకరణ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ రక్షణ, ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందని ఇటీవల బిజెపిలో చేరిన అమెరికాలో ఎన్నారై సాఫ్ట్వేర్ ఇంజనీర్ సాయి కిషన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన నగరంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సమక్షంలో పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సాయి కిషన్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, దేశ భద్రత, ఆర్థిక ప్రగతి ప్రపంచస్థాయిలో భారత దేశ ప్రతిష్ట పెరగడం తనను బీజేపీ వైపు ఆకర్షించాయని తెలిపారు. తాను విదేశాల్లో ఉన్నప్పటికీ, బీజేపీకి సంబంధించిన ఎన్నారై కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రవాస భారతీయులను పార్టీ కార్యక్రమాలకు అనుసంధానం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విదేశాల్లో ఉన్న తెలుగువారికి చేరవేయడంలో సహకరిస్తానని వెల్లడించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ, యువత, ఎన్నారైలు పార్టీతో కలవడం వల్ల బీజేపీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. సాయి కిషన్ లాంటి చదువుకున్న యువత పార్టీలో చేరడం పార్టీకి అదనపు బలాన్ని ఇస్తుందని రాజేష్ తెలియజేశారు.

### మాజీ జెడ్పిటిసి గంగమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి కురుబ గంగమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు నాగిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని, గంగమ్మ భౌతిక కాయానికి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడవద్దు పార్టీ, నేను అండగా ఉంటానని, భరోసా కలిగించి, గంగమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలియజేశారు.

### అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ప్రసాద్ ను సన్మానించిన మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అనంతపురం పార్లమెంట్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామానికి చెందిన తూమాటి ప్రసాద్ ను నియమించడంతో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సోమవారం నరసాపురం గ్రామంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాధాకృష్ణ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, నాయకులు దుద్దకుంట తిమ్మప్ప, మురళి, సునీల్, విరుపా పల్లి రాధాకృష్ణ, రామ్మోహన్ చౌదరి, గ్రామ కమిటీ కన్వీనర్ చిన్న పల్లెప్ప, నాగరాజు, నారాయణస్వామి, పవన్ కుమార్, ఎర్ర గౌడ్, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ముఖ్య అతిథులుగా పాల్గొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భావ నుంచి మండలంలో టీడీపీ పార్టీకి కష్టపడి పని చేసిన వ్యక్తిగా పేరు సంపాదించాడని, 15 సంవత్సరాలు టిడిపి మండల కన్వీనర్ గా పనిచేసి, 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ అత్యధిక మెజార్టీతో టిడిపి ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్‌ను, గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి తన నాయకత్వం తో గెలిపించుకోవడం జరిగిందని, పార్టీకి ఎనలేని సేవలు అందించినందుకు, అతని సేవలను గుర్తించిన పయ్యావుల శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా స్థాయిలో నాయకునిగా నియమించడం జరి గిందని తెలిపారు. అనంతరం నాయకులు తూమటి ప్రసాద్ కు పూలమాలలు వేసి సాల్వాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత మాట్లాడు తూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కి, టిడిపి నాయకులు కార్యకర్తలను కలుపు కొని పార్టీ ప్రతిష్ట స్థాయికి తీసుకొని రావడంతో, అందుకు నన్ను గుర్తించి 15సంవత్సరాలు కన్వీనర్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలో కాక, జిల్లాలో కూడా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో మొత్తం (సర్పంచులు, ఎంపీటీసీలు) టిడిపి గెలిచే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరు ఒకరు తినిపించుకోవడం జరిగింది. అనంతరం టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మరియు టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు

గుమ్మగట్ట, మేజర్‌న్యూస్: సోమవారం గుమ్మగట్ట మండల కేంద్రంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తున్నాము. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్పు చేయడమే! నా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసించి, దీనివలన గ్రామీణ వ్యవసాయ కార్మికులకు తీరని నష్టం చేకూరింది. ఉపాధి హామీ చట్టం ద్వారా 80% కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్ర ప్రభుత్వం నివృత్తి ప్రకారం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన టీ రామ్ టీ వివరంలో 40% రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గా 80% కేంద్ర ప్రభుత్వం ఇవ్వడ ఈ రకంగా చేయడం వలన వెనుకబడిన లోటులో ఉన్న రాష్ట్రాలు, దీనిని అమలు చేయలేవు. కారణం చేత ఈ చట్టం పూర్తిగా తుడిచి వేయబడుతుంది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొన్నిన జి రామ్ జీ పథకంలో ఉపాధి హామీ చట్టంలో ఉన్నవేని కొత్త పథకంలో చేర్చ లేదు. పైగా ఇది చట్టం కాదు, ఒక పథకం మాత్రమే, దీనిని కేంద్ర ప్రభుత్వం ఉంచాలని అనుకుంట ఉంచగలదు తొలగించాలని అనుకుంటే తొలగించగలదు. దీనివలని కరువు పనికి కరువు సంభవిస్తుంది. గ్రామీణ వ్యవసాయ కూలీలు మళ్లీ కతో జలమాదుతూ మూట ముల్లె సర్దుతుని వలసల బాట, కరువు బాట పట్టాలి వస్తుంది. 30 సంవత్సరాల ముందు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టానికి, నేడు పేరు మార్చడం సరైనది కాదు, లిపి ప్రభుత్వం జీ రామ్ సథకాన్ని అమలు చేయాలని అనుకుంటే పట్టణాలలో కూడా సరైన ఉపాధి లేకుండా వస్తుంది. వారికోసం పట్టణ ఉపాధి హామీ పేరుతో చట్టాన్ని వేయండి, పట్టణ పేదలకు దురింత ఉపయోగం కలుగుతుంది. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో ఉన్నవిధంగా రామ్ జీ చట్టంలో నేర్చాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కోరుతున్నది. కార్యక్రమంలో రామాంజనేయులు, వన్నూరప్ప, నాగరాజు, రామచంద్రప్ప, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ని..... తన మిత్రుడు దేగావత్ రవీంద్ర నాయక్ తో కలిసి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గం తో పాటు జిల్లా లో పలు ప్రాంతాలకు చెందిన పేదలకు కోసం చేపడుతున్న సామాజిక మరియు సేవా కార్యక్రమాల గురించి బద్దే నాయక్ కలెక్టర్ కి వివరించారు. ముఖ్యంగా విద్య, వైద్యం మరియు పేదల సంక్షేమం కోసం ట్రస్ట్ చేస్తున్న కృషిని వారు ప్రస్తావించారు. ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే తాను కళ్యాణదుర్గం సందర్శిస్తానని, ఆ సమయంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటానని కలెక్టర్ ఓ. ఆనంద్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సామాజిక బాధ్యతతో ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సహకారం సమాజానికి ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.

### కనేకల్‌లో భారీ చోరీ కేసు..

## 48గంటల్లోనే ముద్దాయి అరెస్ట్...

**బంగారం, వెండి స్వాధీనం**




కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలో ఇటీవల జరిగిన భారీ చోరీ కేసును కనేకల్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో నిందితుడు ఆఫ్సాన్ రజాక్ వలీని అరెస్ట్ చేసి, దొంగలించిన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయదుర్గం రూరల్ సీఐ కె. వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాయదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గ నియోజకవర్గం సీఐ వెంకటరమణ ఆయన మాట్లాడుతూ కనేకల్ టౌన్‌కు చెందిన పెద్ద దేవర తభసమ్ భర్త లతీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని చెప్పారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు ఇంటి వెనుక వైపు నుంచి ప్రవేశించి, బీరువాను బద్దలు కొట్టి అందులో ఉంచిన 10తులాల బంగారు ఆభరణాలు, ఒక కేజీ వెండి ఆభరణాలు (మొత్తం విలువ సుమారు రూ.12 లక్షలు) దొంగలించినట్లు గుర్తించినట్లు తెలిపారు. కళ్యాణదుర్గం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి. రవిబాబు ఆదేశాల మేరకు,రాయదుర్గం రూరల్ సీఐ కె. వెంకటరమణ, కనేకల్ ఇన్‌చార్జ్ (బొమ్మనహాల్) ఎస్సై బి నబీరసూల్, కనేకల్ పీఎస్సై వి నారాయణరెడ్డి వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, అనంతపురం నుంచి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి నేరస్థలాన్ని సూక్ష్మంగా పరిశీలించి సేకరించినట్లు వివరించారు.

### పలు కాలనీలను శుభ్రపరచిన తెదేపా నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పిలుపునందుకొని సోమవారం మండల కేంద్రంలోని ఆయా కాలనీల లో ఉన్న ముళ్ల పొదలను జెసిబి సహాయంతో తొలగించారు. మన యాడికి మన శుభ్రత అనే కార్యక్రమం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా కృషి చేయాలని వారు తెలిపారు. అనంతరం జెసిబి సహాయంతో బాలాజీ కాలనీలో ఉన్న ముళ్లపొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దేరంగుల నాగ శంకర్, నరసింహులు, సూర్యుడు పాల్గొన్నారు.

# కౌలు రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

**జిల్లా కౌలు రైతు సంఘం డిమాండ్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం కౌలు రైతుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి, కార్యదర్శి బాల రంగయ్య, నియోజకవర్గ కౌలు రైతు సంఘం కార్యదర్శి పెద్ద ముష్టూర్ వెంకటేశులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో కౌలు రైతు సంఘం అధ్యక్షులు రంగారెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బాల రంగయ్య మాట్లాడుతూ అర్హత కలిగిన కౌలు రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా అన్నదాత సుఖీభవ సాయాన్ని విడుదల చేయాలని, బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందేలా ప్రభుత్వంతో పోరాటం చేయాలన్నారు. ప్రతి కౌలు రైతు సాగు చేసిన పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసి, కౌలు రైతు పేరున పంట కొనుగోలు చేసి నగదు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని తెలిపారు. తక్షణమే కంది కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తేవాలని, క్వింటాల్ రూ.10వేలతో కొనుగోలు చేయాలని తెలిపారు. కౌలు రైతులు సాగు చేసే దేవాలయ భూముల ఆన్లైన్ సమస్యలు పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఉపాధి శ్రామికులకు 200 రోజులు పని దినాలు కల్పించి, రోజువారి వేతనం రూ.600వేతనం ఇవ్వాలన్నారు. డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలకు నియోజకవర్గంలో నుంచి కవులు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం కౌలు రైతుల సమస్యలపై తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, సుంకన్న, శంకరప్ప, వెంకటరమణ, ధనుంజయ, సుధాకర్, సురేష్, రామాంజనేయులు, తిమ్మప్ప, నాగవేణి, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుచేయడాన్ని రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసన తెలుపుతూ సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యుటీ తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ సి పి రాష్ట్ర కమిటీ సభ్యులు టిఎండి ఇలియాజ్, రాయలసీమ మహిళా సంఘం జిల్లా నాయకురాలు గంగులమ్మ, డివిజన్ నాయకురాలు నాగేశ్వరి, ఆప్ కీ ఆవాజ్ నాయకులు పట్నం మస్తాన్, ఆర్ వై ఎస్ ఎఫ్ నాయకులు టిఎండి నౌమాన్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై కించపరిచే విధంగా
# పోస్టులు పెట్టిన ముద్దాయి అరెస్ట్



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** సింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన నాగేంద్ర అనే వ్యక్తిని సోమవారం కదిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ముద్దాయిని ఓబులదేవరచెరువు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి అరెస్ట్ చేయడం జరిగిందని నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సీఐ శ్రీనివాసులు, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ.. ముద్దాయి నాగేంద్ర సోషల్ మీడియాలో మహిళలను, మహిళా ప్రజా ప్రతినిధులను టార్గెట్ చేసుకొని కించపరిచేలా పోస్టల్ పెడుతున్నట్లు తెలిపారు. గతంలో కూడా సింగనమల పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ముందస్తు సమాచారం మేరకు ముద్దాయిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి కదిరి కోర్టు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు. నల్లమాడ పోలీస్ సర్కిల్ పరిధిలో ఎవరైనా మహిళలపై పోస్టులు పెట్టిన కించపరిచే విధంగా మాట్లాడిన వారిపై కేసు నమోదు చేయడం జరుగు తుందని, రౌడీషీట్ కూడా ఓపెన్ చేస్తామంటూ సిఐ హెచ్చరించారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పేరు
# మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### –ఆర్ సి పి నాయకులు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరు మార్చడాన్ని, ఆ చట్టాన్ని రద్దుచేయడంపై తీవ్రంగా ఖండిస్తూ సోమవారం తాసిల్దార్ కార్యాలయంలోతాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా 90 శాతం కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్రప్రభుత్వం పుష్పత్తి ప్రకారం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదన్నారు. కొత్తగా తీసుకొచ్చిన విబి జీ రాం జీ పథకం లో 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చే విధంగా మార్చడం దౌర్భాగ్యం అన్నారు. ఈ పథకం పేదలకు ఎంతో ఉపయోగపడేదని కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకంతో ప్రజలు గ్రామాలను వదిలి వలసలు వెళ్లే పరిస్థితి నెలకొంటుందని వాపోయారు. వెంటనే ఈ పథకాన్ని 100% కేంద్ర ప్రభుత్వమే అమలు చేసేలా చూడాలని, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంగానే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డివిజన్ ఇంచార్జ్ మున్నా, మండల కార్యదర్శి శ్రీనివాసులు, రైట్ సంఘం నాయకులు రామచంద్ర, నాగరాజు, మునెప్ప, నారాయణమ్మ ఇతర పాల్గొన్నారు.

## తుమ్మల వెంకటేశ్వర స్వామి ఆలయంలో
# ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు

**అమడగూరు, మేజర్ న్యూస్:**మండల పరిధిలో తుమ్మల గ్రామ పంచాయతీ లో కొత్తపేట గ్రామం కొత్తపేట గ్రామంలో వెలిసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠం ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చింత శరత్ కుమార్ రెడ్డి, కసెట్టి వేమన, మేకల శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులు భక్తు లకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# లక్ష్మీ నారసింహుడి దర్శనానికి.. యావన్మంది భక్తులకు ఆహ్వానం..

### - ఎమ్మెల్యే కందికుంట

- ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట
- తిరుమలకు వెళ్లి ఇబ్బందులు పడేకన్నా.. లక్ష్మీనరసింహస్వామి దర్శనంకోసం రావాలని భక్తులకు పిలుపు



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరిపట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు జగరనున్న ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదిన వేడుకకు సంబందించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని పర్యవేక్షించడం జరుగుతోంది. సోమవారం ఆలయంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించి, ఆపై మీడియాతో మాట్లాడారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉత్తర గోపురం దర్శనానికై యావన్మంది భక్తులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. భక్తులు తిరుమలకు వెళ్లి ఇబ్బందులు పడేకన్నా.. లక్ష్మీనరసింహస్వామి దర్శనంను కుటుంబ సమేతంగా దర్శించుకోవాలని, ఆలయంలో ఆ విధంగా ఏర్పాట్లు సైతం చేయడం జరుగుతోందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా గత పది రోజులుగా భక్తులకు ఆహ్వానం పలకడం జరుగుతోందన్నారు. పర్వదిన వేడుక సందర్భంగా ఆలయ ఈఓ, ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు, సిబ్బంది, అధికారులు, అన్ని పార్టీల నాయకులు కలిసి ముక్కోటిని ఏకాదశిని నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామివారి దర్శనానికి తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయంలో అన్నప్రసాదాలు, పరిసరాల పరిశుభ్రత ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాతాలు సనాతన ధర్మాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాయని, అన్నిఆలయాల్లో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లతో పాటు అన్న ప్రసాదాలు చూస్తే తెలుస్తుందని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల, ఇతర వాటిపై సీఎంఓ నుంచి మానటరింగ్ చేయడం జరుగుతోందని తెలిపారు. అందులో భాగంగానే ఆలయాల్లో ఏఐ టెక్నాలజీని సైతం వినియోగించడం జరగుతోందని తెలిపారు. ఇప్పటికే పోలీస్ శాఖలో ఏఐ టెక్నాలజీని వినియోగించడం జరుగుతోందని తెలిపారు. భక్తులకు రద్దీని దృష్టిలో ఉంచుకొని వచ్చే రోజులలో కదిరిలో కూడా ఈ టెక్నాలజీని తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముక్కోటి ఏకాదశి తర్వాత లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని,ఈ ఉత్సవాలను సైతం ఏడాదికేడాదికి మరింత శోభ తెచ్చేలా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాదికి స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు.

## కిసాన్ డ్రోన్ ద్వారా నానో
# యూరియా పిచికారి ప్రదర్శన



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని ఎలుగూటివారిపల్లి గ్రామంలో సోమవారం కిసాన్ డ్రోన్ ద్వారా నానో యూరియా పిచకారి ప్రదర్శన కార్యక్రమాన్నిప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగావ్యవసాయంలో పురుగుల మందులు, ఎరువుల వాడకాన్ని డ్రోన్ ను ఉపయోగించి పెట్టుబ డులను తగ్గించే ఉద్దేశంతో ఎలుగూటివారిపల్లి గ్రామానికి చెందిన బి. లక్ష్మీ నర్సారెడ్డి మొక్కజొన్న పొలంలో నానోయూ రియా 1 ఎకరానికి అర లీటర్ చొప్పున డ్రోన్ ఉపయోగించి పిచికారి చేయడం జరిగింది. డ్రోన్ల విని యోగం ద్వారా పురుగుల మందులు పిచికారి 10 లీటర్ల నీళ్లు సరిపోతుందని, ఒక ఎకరాకు 8 నుండి 10 నిమిషాలలో పిచికారి చేయవచ్చు నని,ఒక రోజుకు 35 - 40 ఎకరాలు పిచికారి చేయవచ్చునని,వాతావరణం, నీటి, నేల కాలుష్యం ఉండదని,పిచికారి చేసే రైతులు , పైలట్ కు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని,అంతేకాకుండా ఎకరాకు పిచికారి ఖర్చు 400 నుండి 500 రూపాయలు అవుతుందని,ఒక్క ఎకరాకి నానో యూరి యా అర లీటర్ సరి పోతుంది. అరలీటర్ నానో యూరియా 01 బస్తా అనగా 45 కేజీల యూరియా బస్తాకు సమానమని,నానో యూరియా వాడకం వల్ల 90% వరకు నత్రజని మొక్కకు అందుతుందని, అదే ఒక బస్తా యూరియా వాడకం వల్ల 30 నుం చి 40% వరకే నత్రజని మొక్కకు అందు తుంది. మిగిలిన నత్రజని భూమిలో ఇంకడం, గాలిలో ఆవిరి రూపంలో మొక్కకు అందకుండా నష్టం కలగజేస్తుంది.నానో యూరియా మొక్క 20- 25 రోజుల వయసు ఉన్నప్పుడు ఆకులపై పిచికారి చేయాలి. డ్రిప్ ద్వారా, దుక్కిలో వేయకూడదని,నానో యూరియా ధర అర లీటర్ 225 రూపాయలు, ఒక బస్తా యూరియా ధర 266.50 రూపాయలు అని రైతులకు అవగా హన కల్పించారు. ఈ డ్రోన్ ప్రదర్శన కార్యక్రమంలో డ్రోన్ వల్ల ఉపయోగాలు, నానో యూరియా వాడకం ఉపయోగాలు గురించి రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో ఏడిఏ రెగ్యులర్ సలావుల్లా, రమేష్ నాయక్ ఏ ఆర్ స్ సైంటిస్ట్ , డిఆర్సీ ఏడీఏ జీ.కే. శైలకుమారి. డిఆర్సీ ఏవో చైతన్య. గాండ్లపెంట మండల వ్యవసాయ అధికారి యస్. షాదాబ్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి , మండల కన్వీనర్ ప్రసాద్, సొసైటీ ఛైర్మన్ రాము, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి, కాకర్ల రవీంద్ర రెడ్డి, ఇతర నాయ కులు, గ్రామ రైతులు, రైతు సేవ కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

## గుడ్డంపల్లి తండాకు చెందిన
# 30 గిరిజన కుటుంబాలు బీజేపీలోకి చేరిక



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని గుడ్డంపల్లి తండాకు చెందిన సుమారు 30 గిరిజన కుటుంబాలు బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ఆదివాసీ గిరిజనులు, గిరిజన తండాలు ఎటువంటి అభివృద్ధికి నోచక దుర్భర జీవనం సాగిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కులు, ఉపాధి అవకాశాలు , సంక్షేమ పథకాలు సక్రమంగా లభించక అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల సంక్షేమం, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు నిధులు కేటాయించడంతో ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి ప్రారంభం అయిందన్నారు. ఆదివాసి గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధికి, తండాలలో మౌలిక వసతుల కల్పన, పక్కా గృహాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్య నైపుణ్య శిక్షణ, రవాణా సౌకర్యాలు కల్పించడానికి, ఆదివాసి న్యాయ మహా అభి యాన్, ఆదివాసి మహిళల స్వయం సమృద్ధి, సంక్షేమం కోసం ఆదివాసీ మహిళా సాధికారత యోజన పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. తద్వారా ఆదివాసి గిరిజన సామాజిక వర్గం, గిరిజన తండా లు అభివృద్ధి బాట పట్టాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ నాయక్, రవి నాయక్. నారాయణస్వామి నాయక్,నాగరాజు నాయక్, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోతినేపల్లి రహదారి సమస్య పరిష్కారం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని తుమ్మలబైలు పంచాయితీ నందు పోతినేపల్లి గ్రామం రహదారి సమస్య కదిరి నియోజవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చొరవతో సోమవారంపరిష్కారం అయింది. పోతినేపల్లి కి రహదారి సమస్యతో స్థానిక ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటుండగా సమస్యను నియో జకవర్గ ఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణం స్పందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశానుసారం మండల కన్వీనర్ బి.వెంకటప్రసాద్ , స్థానిక నాయకుల ఆధ్వర్యంలో రోడ్డు పనులను ప్రారంభిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయ కులువెంకటరమణ,గంగులప్ప, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జమ్మానిపల్లి గ్రామం లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం అందించే సర్వీసుల పై ప్రజలకు అవగాహన..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహల్లి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామం లో కూటమి ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 33 డిపార్ట్మెంట్లు వెయ్యి కి పైగా ప్రభుత్వం అందించే సర్వీసులు అన్నదాత సుఖీభవ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎండోమెంట్ పంచాయత్ రాజ్ అగ్రికల్చర్ పి 4 క్యాస్ట్ ఇన్కమ్ తదితర అంశాలకు సంబంధించిన సేవలను వాట్సాప్ ద్వారా ప్రభుత్వం అందిస్తోందని ఈ సర్వీసు సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సంబంధిత ప్రభుత్వ అధికారి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ సచివాలయ అధికారి గజేంద్ర,క్లస్టర్ కన్వీనర్, మురళిబాబు,గ్రామ ప్రజలు మారుతీ సురేష్ తిప్పన్న నరసింహప్ప బాబు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## 31న మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఈనెల 31న మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రానున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. రోగుల సౌకర్యార్థం ఆధునిక వసతులు ఆధునిక పరికరాలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లాగ్ పబ్లిక్ హెల్త్ భవనం, రామ స్వామి తండాలో నిర్మించిన గ్రామ సచివాలయం, గాండ్లవారిపల్లిలో హెల్త్ వెల్నెస్ కేంద్రం, ఏపీ పల్లి తండా లో సచివాలయ భవనాలను ప్రారంభించిన ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామస్వామి తండాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర విద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొంటారని తెలిపారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### -కెజిబివి ని పరిశీలించిన స్పెషలాఫీసర్ పార్థసారథి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు పదవ తరగతి పిల్లలకు వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని కెజిబివి మానిటరింగ్ స్పెషల్ ఆఫీసర్ ,ఎంపిడివో పార్థసారథి ప్రిన్సిపాల్ రిహానాను ఆదేశించారు. సోమవారం ఆయన డిప్యూటీ ఎంపిడివో మాధవరెడ్డి తో కలిసి పాఠశాల రికార్డులను,మధ్యాహ్న భోజనాన్ని పాఠ్య బోధనలను పరిశీలించారు. హిందీ ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవు వెళ్లడంతో విద్యా సంవత్సరం పూర్తి వరకు మరొక ఉపాధ్యాయురాలిని నియమించుకోవాలని సూచించారు. పిల్లలకు వడ్డిస్తున్న భోజనాన్ని వారితో కలిసి భుజించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బోధనా సమయంలో విద్యార్థులతో పాటు పాఠాలను విన్నారు. సాంకేతికను వినియోగించుకుని విద్యార్థినులను మరింత రాటుతేలేలా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.

## ప్రతి చెరువును హంద్రీనీవా జలాలతో నింపాలి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రతి చెరువును హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలతో నింపా లని ఏపీ రైతు సంఘం నాయకులు డిప్యూటీ తహసీల్దార్ శారదకు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా నాయకులు గంగిరెడ్డి, స్వామి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,మల్ రెడ్డి మాట్లా డుతూ కాలువ ద్వారా వంకమద్ది,గౌకనపల్లి చెరువులు నిండా యని తెలిపారు. కాలువ సమీపంలో ఉన్న కొత్త కుంట,పెద్ద చెరువు, దేవర చెరువు లకు కూడా నీరు చేరితే చెరువుల కింద ఉన్న భూములు సాగు లోకి వస్తాయన్నారు. అధికారులు స్పందించి ప్రతి చెరువుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# రాష్ట్రోపాధ్యాయ సంఘం

## నూతన డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ




తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స ఎమ్మార్సీ నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2026 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ను సోమవారం మండల విద్యాశాఖ అధికారి కళ్యాణి చేతుల మీదుగా ఆ సంఘం నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కళ్యాణి మాట్లాడుతూ 79 సంవత్సరాలు ఉపాధ్యాయ సేవలో ఉంటున్న ఏకైక గొప్ప సంఘం. మన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అని కొనియాడారు. అలాగే శ్రీ సత్య సాయి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ఎస్ టి యు పనిచేస్తుందని, ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సి నియమించి, మధ్యంతర భృతిని ప్రకటించాలని, పెండింగ్ డీఏ బకాయిల, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్ వి ఎన్ ప్రసాద్, సుకుమార్, నరసింహులు, మోహన్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, జగదీష్, ఆర్థిక ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, రామాం జలి నాయక్, శివకుమార్, కుల్లాయి నాయక్, హరినాయక్, అనిల్ నాయక్, ఎమ్మార్సీ సిబ్బంది జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రైతు భూమిపై

# కబ్జాదారుల కన్ను

### పట్టాదారు పాస్ పుస్తకం రద్దు చేయించిన వైనం న్యాయం చేయాలని వేడుకోలు



అమడగూరు, మేజర్ న్యూస్: మండలం లోని గుండువారిపల్లి గ్రామ ఎస్సీకాలనీకి చెందిన స్వామి గుట్ట నరసింహులు గత 35 సంవ త్సరాల నుంచి భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. గుండువారిపల్లి దగ్గర ఉన్నరోడ్డు మధ్య మార్గంలో చెరువు దగ్గర1996 లో సోముగట్టు నరసింహులు పేరుతో 4 ఎకరాల భూమి సర్వే నంబర్ 414 సర్వే నెంబర్లు పాసు బుక్కును తాసిల్దార్ మంజూరు చేశారు. దళిత రైతు మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాం కులో వ్యవసాయ క్రాప్ లోన్, అదేవిధంగా ఎద్దుల బండి లోను గ్రామీణ బ్యాంకు వారు మంజూరు చేశారు. ఆ భూమి మంచి చదు నైన భూమి, శక్తివంత మైన భూమి అని కొంతమంది పెద్దలు గ్రహించి నరసింహులు పేరుతో ఉన్న పట్టాదారు పాస్ బుక్కు రద్దుచేయడం జరిగింది. ఎందుకు రద్దు చేశారని తాసిల్దార్ కార్యాలయం చుట్టూ 20 సంవత్సరాలుగా తిరుగుతూ ఉన్న అధికారులు పట్టించు కోవడం లేదనీ బాధితులు వాపోయాడు. పట్టాదారు పాసుపుస్తకం రద్దు పై ఆర్డీవో, కలెక్టర్ లకు గతంలోనే ఫిర్యాదు చేసిన పట్టించుకో లేదని వాపోయారు. పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి అయినా స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నారు.

# రీసర్వేపై అవగాహన కార్యక్రమం



రాయదుర్గం, మేజర్ న్యూస్: మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రీ సర్వే పై మండలంలోని వేపరాల గ్రామంలో సోమవారం రైతులతో గ్రామ సభ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూయజమానులు సంతృప్తే ధ్యేయంగా భూముల రీసర్వే విధానాన్ని సమూలంగా మార్పులు చేసి, నూతన విధానంలో భూసర్వేను చేపట్టినట్లు తెలిపారు. మీ భూమికి మీ పేరు, ప్రతి భూమికి సరిహద్దులు, ప్రతి భూమికి రికార్డులను ఆధునీకరించి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా రీసర్వే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రీసర్వే చేపడుతున్న గ్రామాల్లోని భూయజమానులకు సర్వే జరుగు తేదీ, సమయం ముందుగానే వ్యక్తిగత నోటీసు అందజేయడంతో పాటు ఎస్ఎంఎస్, ఫోన్ కాల్స్, వాట్సాప్ ద్వారా తెలియజేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున రీసర్వే రోజున రైతులందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నీలకంఠ, వీఆర్ ఓ విష్ణు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పై పర్యవేక్షణకు ఇతర శాఖల అధికారులను నియమించడం సరికాదు..

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య



అనంతపురం విద్య మేజర్ న్యూస్ ఇటీవల రాష్ట్ర విద్యా ఉన్నతాధికారులచే రూపొందించిన వందరోజుల ప్రణాళిక అనే కార్యక్రమాన్ని విద్యాశాఖ అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించే పనిని విద్యాశాఖ తో సంబంధంలేని ఇతర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అధికారులను నియమించడం అభ్యంతరకరమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, ప్రధాన కార్య దర్శి ఈశ్వరయ్య ఒక ప్రకటనలో ఖండించారు. రాష్ట్ర విద్య ఉన్నతాధికారులు వందరోజుల ప్రణాళికను రూపకల్పన చేసి, పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించాలని సంకల్పించి ఈ ప్రణాళికను అమలు చేయడం సంతోషకరమైనప్పటికీ, సెలవు రోజుల్లో కూడా పనిచేయాలనే నిబంధన పెట్టి, పండుగ సెలవుల్లో సెలవు రోజులలో కూడా ఈ ప్రణాళికను అమలు చేయమనడం సరికాదన్నారు. జనవరి 1 వ తేదీ ఆప్షనల్ హాలిడే స్కూల్ స్టాఫ్ అందరు ఉపగించుకొనే అవకాశం కల్పించాలని ఉన్నతాధికారులను కోరారు.

## ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించిన ఆర్డిఓ వసంత్ బాబు



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణం లో ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ డే ఆర్డీవో వసంత బాబు నిర్వహించారు. ప్రజలు ఎన్నో సమస్యలతో ఆర్డీవో వసంత్ బాబుకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ సూచనలతో ప్రతి సోమవారం ప్రజాసమస్యలు పరిష్కరించడానికి గ్రీవెన్స్ డేని నిర్వహిస్తున్నామని, ప్రజలు సంబంధించిన సమస్యలను సోమవారం ఫిర్యాదు రూపంలో గ్రీవెన్స్ లో ఇవ్వాలని ప్రజలకు ఆర్డిఓ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి జిల్లా ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని, శాఖపరమైన సమస్యలను పరిష్కరించడమే గ్రీవెన్స్ డే ముఖ్య ఉద్దేశమని ప్రజలకు ఆర్డీవో వసంత్ బాబు తెలియపరిచారు.

## మా కాలనీకి రోడ్డు వేయండి



అనంతపురం, మేజర్ న్యూస్: ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ వద్ద బైఠాయించి నిరసన తెలియజేయడం జరిగింది. అనంతపురం రూరల్ మండలం వనమిత్ర వెనుక భాగంలో ఉన్న సంత్ గురు రవిదాస్ కాలనీలో అధ్వానంగా రోడ్లు ఉన్నాయి. వికలాంగులు ఎక్కువగా ఉన్న ఈ కాలనీలో వర్షం వస్తే పోవడానికి కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి గుంతలు పెద్ద పెద్దవి ఏర్పడి వికలాంగులు మూడు చక్రాల బండ్లు ఇరుక్కుపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఎన్నిసార్లు ఎంతమంది అధికారులకు అర్జీలు ఇచ్చుకున్న ప్రజాప్రతినిధులకు అర్జీలు ఇచ్చుకున్న కూడా స్పందించలేని వైనం. ఈ కాలనీలో దాదాపు 250 కుటుంబాలు ఉన్నాయి. 350 ఓటర్లు ఉన్నారు. ఎలక్షన్ అప్పుడు మాత్రమే వచ్చి మాకు ఓట్లు వేయండి మీకు రోడ్లు వేస్తామంటారు. కానీ ఆ తర్వాత పట్టించుకున్న పాపం అయితే పోరు. నిరసన తెలియజేస్తున్న మా వద్దకు డిఆర్ఓ మలోల గారు దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన గారు మా దగ్గరకు వచ్చి వినతిపత్రం తీసుకొని మేము పై అధికారులకు పంపిస్తాము. పంపించిన తర్వాత మీకు ఫోన్ లో తెలియజేస్తాము. మీ కచ్చితంగా సిమెంట్ రోడ్డు వేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో పాటు దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, వికలాంగుల సహాయకుడు సుధాకర్, వసంత్ కుమార్, ఈసి మెంబర్లు శ్రీనివాసులు, నరేంద్ర, రాకేష్, మక్బూల్, మరియు ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

# కొడిగెనహళ్లి పంచాయతీ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

### పాల్గొన్న తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి

**పరిగి మేజర్ న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం కోడిగినహళ్లి పంచాయతీ కార్యాలయం లో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కొడిగేనహళ్లి సర్పంచ్ గిరి, పంచాయితీ కార్యదర్శి అరుణ,ఎంపీడీవో రెడ్డప్ప, వడ్డే శ్రీకాంత్ కృష్ణమూర్తి హరికృష్ణ సజ్జరాయప్ప లచేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిష్పక్షపాతంగా, పార్టీలకు అతీతంగా, నిజం నిర్భయంగా ప్రకటిస్తున్న నేటి దినపత్రిక సూర్యదినదినాభివృద్ధి చెందాలని అన్నారు. అదే విధంగా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి,పాత్రికేయులకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక పెనుగొండ ఇంచార్జ్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# సర్వేకి రైతులందరూ అధికారులకు సహకరించండి

### గ్రామ సభలో రీసర్వే డిటీ ప్రసాద్ రైతులకు సూచన..



**కూడేరు మేజర్ న్యూస్:-** మండలపరిధిలోని గోటుకూరు,కమ్మూరు గ్రామ రెవెన్యూ పంచాయతీల యందు జనవరి 2 వ తేదీ నుండి జరిగే భూముల రిసర్వేలో భాగంగా ప్రతి ఒక్క రైతు సహకరించాలని సోమవారంనిర్వహించిన గ్రామసభలలోరీ సర్వే డిటి ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రీ సర్వే జరిగే రోజున ప్రతి ఒక్క రైతు వారి భూమి వద్దకు హాజరై, వారి సరిహద్దులు చూపించవలెను అని తెలిపారు. కమ్మూరు రెవెన్యూ పొలం విస్తీర్ణం 8420 ఎకరాలు ఖచ్చితమైన కొలతలు స్పష్టమైన విస్తీర్ణంతో నూతన భూ రికార్డులు తయారు చేయబడతాయి అని తెలిపారు. ఇకపై సరిహద్దు వివాదాలు తొలగిపోతాయని, భూ యజమానులు వారి పేరు ఆధార్ నెంబర్ మొబైల్ నెంబర్. రెవెన్యూ రికార్డులలో నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం అధికారులు గ్రామ ప్రజలు కలిసి ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రిసర్వే డిటి ప్రసాద్, మండల సర్వే అయేషా సిద్దికా, వీఆర్వోలు, కుల్లాయి స్వామి,రామకృష్ణ, గ్రామపంచాయతీ సెక్రటరీ హరినాథ్, కమ్మూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ చిన్న రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర,కమ్మూరు భాష, ఎర్రి స్వామి తెలుగుదేశం పార్టీ నాయకులు కమ్మూరు, అరవకూరు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# హేమ మండల సమాఖ్య ఫిజియోథెరపిపై అవగాహన

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక హేమ మండల సమాఖ్య భవనంలో అధ్యక్షురాలు సుజాతమ్మ అధ్యక్షతన పిజియోథెరపీ గురించి గ్రామైక్య సంఘాల మహిళలకు యానిమేటర్లకు ఫిజియోథెరపీ గురించి అవగాహన కల్పించినట్లు ఏపీఎం ముత్యాలప్ప తెలిపారు. ఈ సమావేశానికి ఫిజియోథెరపీ డాక్టర్లు సంతోష్ కుమార్, రమేష్, ఫిజియోథెరపీ గురించి అవగాహన కార్యక్రమాన్ని కల్పించినట్లు వారు తెలియజేశారు. మోకాలు నొప్పులు, నడుము నొప్పి చేతులు నొప్పులు తదితర వాటిని నయం చేసుకోవడానికి ఫిజియోథెరపీ యంత్రాన్ని ఎక్కడైతే నొప్పులు ఉంటాయో అక్కడ ఆ యంత్రాన్ని పెట్టి అక్కడ ఆ యంత్రాన్ని నొక్కితే ఒకటి రెండు మూడు అని పాయింట్లు చూపిస్తే ఆ నొప్పులు అప్పటికప్పుడే తగ్గుతాయని విజయో తెరపిస్టులు డాక్టర్లు సంతోష్ కుమార్, రమేష్ కుమార్, యానిమేటర్లకు గ్రామైక్య సంఘాల మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప, సీసీలు భాస్కర్, నాగరాజ్, గోపాల్, వీరేష్, ఎఫ్ పి ఓ శ్రీనివాసు, అకౌంటెంట్లు వరలక్ష్మి, కెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.



### స్క్రబ్ టైఫస్ వ్యాధి నివారణ పై

# అవగాహన కార్యక్రమం

**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ మండలం మోపురగుండ్ల గ్రామంలో మలేరియా సుబ్యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా ఆధ్వర్యంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి పై అవగాహన మరియు నియంత్రణ కార్యక్రమం నిర్వహించడం గ్రామంలో మాలతీయన్ మందును పిచికారి చేయించడం ఈవ్యాధి చిగ్గర్ మైట్ అనే క్రిమి కాటు ద్వారా ఓరియంటియో సుషూగమీ పేరుగల బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుంది ఈ చిగ్గర్ మైట్ గడ్డివాములు ,పొలాలు, పొదలు, పశు వులపాకలు, వ్యవసాయ క్షేత్రాలలో ఆవాసం ఉండునని, వీటిలో పనిచేయు వారికి ఈ వ్యాధి ప్రమాదం ఉండునని తెలియజేరు కాబట్టి వీటిలో పనిచేయు వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఈవ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాపించదని



తెలియజేశారు ఈ వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల లో చికిత్సలు అందించబడును తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా, ఎం పి డి ఓ మహేశ్వర్రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ సి హెచ్ ఓ క్రిష్ణవేణీ ఆరోగ్య కార్యకర్తలు నరసింహులు,రమేష్ కుమార్, ఏ ఎన్ ఎం సరిత మరియు స్కూల్ హెచ్ ఎం ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, ఎంపీపీల గౌరవేతనాలు వెంటనే విడుదల చేయాలి..

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఎంపీపీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి

**కూడేరు మేజర్ న్యూస్:-** గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన ఎంపీపీ,ఎంపీటీసీల గౌరవేతనాలను వెంటనే విడుదల చేయాలని, సోమవారం జరిగిన గ్రీవెన్స్ లోజిల్లా కలెక్టర్, ఓ ఆనంద్ కు వినతి పత్రం అందజేసిన అందజేసినట్లు



ఎంపీపీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుదేరు మండల ఎంపీపీ నారాయణ రెడ్డి విలేకరులకుతెలియజేశారు.ఈ కార్యక్రమంలోజిల్లాఎంపీపీల సంఘం అధ్యక్షుడు బ్రహ్మసముద్రంఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీల రాప్తాడు ఎంపీపీ భర్త సత్యనారాయణ రెడ్డి,కొర్రకోడు ఎంపీటీసీ శిలాల్ రెడ్డి,ఎర్రగుంట్ల ఎంపిటిసి రాముడు తదితరులు పాల్గొన్నట్లు ఆయన విలేకరులు తెలిపారు.



# సూర్య నేటి దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కమ్మూరు సర్పంచ్ చిన్నా రంగారెడ్డి

**కూడేరు మేజర్ న్యూస్:-** కమ్మూరు గ్రామ సర్పంచ్ చిన్నా రంగారెడ్డి సోమవారం సూర్యనేటి దినపత్రిక నూతన క్యాలెండర్ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాస్తవ కథనాలు నిర్భయంగా రాస్తూ అనతి కాలంలోనే సూర్య నేటి దినపత్రిక దినదిన అభివృద్ధి చెందినది అని.. కొనియాడాడు.. సూర్య యాజమాన్యం కు ముందస్తు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కమ్మూరు సర్పంచ్ చిన్నా రంగారెడ్డి తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### కర్నూలులో వ్యవసాయ కార్మిక సంఘం

# రాష్ట్ర సదస్సుకు తరలిరండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన.. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గర్ మిషన్ ను రద్దు చేయాలని త్వరలో కర్నూలు లో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సుకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు తరలిరావాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో రాష్ట్ర స్థాయి సదస్సు కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మూడోసారి అధికారంలోకి వచ్చాక ఉపాధి పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని, పేదలకు అన్నం పెడుతున్న ఉపాధ్యాయ పథకాన్ని నిర్వీర్యం చేసేలా ప్రయత్నిస్తోందని, అందులో భాగంగానే వి బి- జీ రామ్ జీ అనే కొత్త



బిల్లును ప్రవేశపెట్టిందని, ఈ బిల్లుతో కూలీలకు ఒరిగేదేమీ లేదని తెలిపారు. గతంలో కూలీలకు రోజు సగటు రూ.260 కూలి వచ్చేదని ఇప్పుడు రూ. 240కు తగ్గిస్తోందని, నిధులు అన్నీ కూడా రాష్ట్రాలపైనే భారం మోపే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పథకం నిర్వీర్యాన్ని అడ్డుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షులు టి రంగయ్య, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి పెద్దయ్య, ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, నాయకులు తిమ్మరాయుడు, సూర్యనారాయణ, నాగేంద్ర, రామంజి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

### 48 గంటల్లో చోరీ కేసును

# ఛేదించిన పోలీసులు

### రూ.12 లక్షల విలువ చేసే నగలు స్వాధీనం
### - ముద్దాయి అరెస్ట్, రిమాండ్ కు తరలింప
### - మీడియా సమావేశంలో రూరల్ సీఐ వెంకటరమణ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం, కణేకల్లు మండల కేంద్రంలోని పాత ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న ఓ ఇంటిలో ఈనెల 27వ తేదీన జరిగిన చోరీ కేసును 48 గంటల్లో ఛేధించినట్లు రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. కణేకల్లు టౌన్ కు చెందిన పెద్దదేవర లతీఫ్, తన భార్య తబుసం మరియు కుటుంబసభ్యులతో కలిసి ఈనెల 22న ఇంటి కి తాళం వేసుకుని, వారి బందువులు మృతి చెందడంతో ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు గ్రామానికి వెళ్లారు. అక్కడి నుండి స్వంత పనుల నిమిత్తం హైదరాబాదు వెళ్లారు. 27వ తేదీన ఉదయం 9 గంటలకు ఇంటికి చేరుకుని చూడగా వాకిలి పగుల గొట్టి, ఇంటిలోకి చొరబడి బీరువా పగులగొట్టి అందులో ఉంచిన రూ.12 లక్షల విలువ చేసే 10 తులాల బంగారం, ఒక కిలో వెండి దోచుకెళ్లినట్లు పోలీసులకు పిర్యాదు చేశారు. డీఎస్పీ రవిబాబు ఆదేశాల మేరకు కణేకల్లు ఇంచార్జి ఎస్ఐ నభిరసూల్, పీఎస్ఐ వి. నారాయణ రెడ్డితో కలిసి బృందాలుగా ఏర్పడి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా పరిశీలించి సాక్ష్యాలను సేకరించినట్లు తెలిపారు . లతీఫ్



ఇంటి వెనుక భాగాన నివాసం ఉన్న అఫ్గాన్ నజీర్ కుమారుడు అఫ్గాన్ రజాక్ వలి (32) పై నిఘా ఉంచినట్లు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో కణేకల్లు క్రాస్ వద్ద నున్నట్లు తెలుసుకుని అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. మా శైలిలో విచారించడంతో ముద్దాయి మద్యం, క్రికెట్ బెట్టింగ్ తదితర వ్యసనాలకు బానిసై అప్పుల పాలయ్యాడు. ఈ అప్పులను తీర్చడం కోసం దొంగగా మారినట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలోనే 22వ తేదీన చోరీకి పాల్పడినట్లు ముద్దాయిని అంగీకరించినట్లు తెలిపారు. తమ్ముడి ఇంట్లో భద్రపరచిన ఆభరణాలను తీసుకుని బళ్లారిలో అమ్మడానికి వెళుతున్నట్లు ఒప్పుకున్నారన్నారు. నిందితుడిని పట్టుకుని, ఆభరణాలు స్వాధీన పరచుకుని, కోర్టు లో హాజరు పరచగా నిందితుడికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్ ఎస్ ఐ నభిరసూల్, కణేకల్లు పీఎస్ఐ వి. నారాయణ రెడ్డి, గుమ్మగట్ట ఎస్ఐ చినరాయుడు తో పాటు పోలీసులు పాల్గొన్నారు. 48 గంటల్లో చోరీ కేసును ఛేధించినందుకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించినట్లు సీఐ వెంకటరమణ తెలిపారు.58

## బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో

# భూ సమస్య పరిష్కారం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్** :మండల కేంద్రంలోని మారుతి నగర్ నందు ఉన్న 8 సెంట్ల స్థలం ను 2012లో చాలకూరు గ్రామానికి చెందిన జీ శివమ్మ కొనుగోలు చేయడం జరిగింది. అయితే వీరికి అమ్మిన వారు వాళ్ళ భార్య పేరు కి గిఫ్ట్ డీడ్ చేసి మరల వేరే వారికి అమ్మకం చేశారు.ఈ విషయం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ దృష్టికి రావడంతో బహుజన చైతన్య వేదిక బృంద సభ్యులు మరియు సోమందేపల్లి దండోరా కిష్టప్ప తదితరులు జరిగిన అన్యాయం పై సోమందేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి,భూమి వద్దకు వెళ్లి హద్దుల మేరకు భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్య బహుజన చైతన్య వేదిక ద్వారా పరిష్కారం అవ్వడం చాలా ఆనందంగా ఉంది" అని బాధితులు ఆనందం వ్యక్తం చేయడం



చేశారు.ఈ కార్యక్రమంలో దండోరా కిష్టప్ప, బహుజన చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్,రంగేపల్లి కదిరప్ప,కేతగనిచెరువు రిటైర్డ్ వీఆర్వో గోవిందప్ప, సంజయ్ కుమార్,అశోక్,మూర్తి,వీరేంద్ర, అనిల్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జానపద యువజనోత్సవాలకు ఎంపికైన హంపాపురం విద్యార్థిని బి. వినీషా

### – ఆనందం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు

**రాప్తాడు మేజర్ న్యూస్** : జనవరి నెలలో దేశ రాజధాని ఢిల్లీలో జరిగే జాతీయ జానపద యువజనోత్సవాలకు మండల పరిధిలోని హంపాపురం గ్రామానికి చెందిన బాలకొండ పర్వతయ్య , శివలక్ష్మి దంపతుల కుమార్తె బి. వినీషా ఎంపికయింది. ఈ సందర్భంగా వినీషా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు అదేవిధంగా వారు మాట్లాడుతూ హంపాపురం గ్రామానికి చెందిన పర్వతయ్య కురుబ కులానికి చెందిన వాడని గ్రామాల్లో జానపద గేయాలు పాడుతూ అందరిని అందరి చేత శభాష్ అనిపించుకుందేవాడు చిన్నప్పటినుండి విద్యార్థి వినీస తండ్రిని చూస్తూ జానపద గేయాల పాడడం అలవాటు చేసుకుంది పాఠశాల, కాలేజీలో చదివేటప్పుడు సాంస్కృతిక పోటీలలో జానపద గేయాలు పాడి ఉపాధ్యాయుల చేత ప్రశంసలు అందుకునేది ఇదే తరుణంలో విద్యార్థి వినీషా తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో డిగ్రీ చదువుకుంటూ



ఎస్ వి సంగీత కళాశాలలో శిక్షణ తీసుకుంటూ జానపద గేయాలలో అత్యంత ప్రతిభ కనబరిచేది ఈనెల 11న రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో 6 మంది సభ్యులతో జానపద గేయాలలో ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపికయ్యారు. ఈ గ్రూపులో వినీషా కూడా ఎంపిక అయిందని గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. జాతీయ యువజన ఉత్సవాలు ప్రధానమంత్రి రాష్ట్రపతి గవర్నర్ ఆధ్వర్యంలో జరుగుతాయని అన్నారు . వినీషా తండ్రి సాధారణ వ్యవసాయ రైతు, తల్లి అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తూ తల్లిదండ్రులు సామాన్య కుటుంబం అయిన ఎంతో కష్టపడి కూతురుని ఉన్నత స్థానాల్లో నిలిపేందుకు కృషి చేస్తున్నారని గ్రామస్తులు వినిష తల్లిదండ్రులను అభినందించారు.

## పలువురు నాయకులను గజమాలతో సన్మానించిన దండు శ్రీనివాసులు

**శింగనమల,మేజర్ న్యూస్** : అనంతపురం టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు,రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ ,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి లను శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు గజమాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర



ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి పరశురామ్ , ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్ ,పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరశురామ్ , నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి ,గుమ్మేపల్లి రంగస్వామి, నవీన్, బోయ సుధాకర్,ఆకులేడు మల్లి,యోగా తదితరులు పాల్గొన్నారు.

## గొట్లుకురు దగ్గర రోడ్డు ప్రమాదం

**కూడేరు మేజర్ న్యూస్** :- బళ్లారి అనంతపురం జాతీయ రహదారిపై సోమవారం రాత్రి గొట్టు కూరు దగ్గర ద్విచక్ర వాహనంలో వెళుతున్న పొట్టి చెరువు గ్రామానికి చెందిన వెంకట్రాముడు ముందర వెళు తున్న ఆటో కి తగిలి రోడ్డు



మీద పడ్డాడు. ఆ వ్యక్తికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. వాహ న దారులు చూసి 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వైద్యం అందించమంటే ప్రాణాలు తీస్తున్నారు

### కనీస వైద్యులు అందుబాటులో ఉండరా రోగి మృతితో ఫిమేల్ మెడిసిన్ విభాగంలో ఆందోళన

**అనంతపురం, మేజర్ న్యూస్**: నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఫిమేల్ మెడిసిన్ విభాగంలో షకీలా అనే వివాహిత మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. దీంతో సోమవారం సాయంత్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎఫ్ఎం వార్డులో పెద్ద ఎత్తున వారి కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహించారు. వైద్యులు వైద్య సిబ్బంది తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కనీస వైద్య సేవలను అందించలేని దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం నేపథ్యంలోనే వివాహిత మృతి చెందిందని తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలను చేశారు. దీంతో ఎఫ్ఎం వార్డులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇలాంటి పరిస్థితి ఉంటే వైద్యులు పట్టించుకోరా అంటూ వైద్యుల తీరుపై వైద్య సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన




ఆసుపత్రిలో వైద్యం అందించకుండా ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని వారి తీరుపై మండిపడ్డారు. వైద్యులు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే వివాహిత మృతి చెందిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ అంశానికి సంబంధించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకు దిగారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎఫ్ఎం వార్డులో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసిన నేపథ్యంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని ఆందోళనకారు వ్యక్తం చేశారు.




## ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం

**మడకశిర, మేజర్ న్యూస్**: మండల పరిధిలోని మెలవాయి గ్రామంలో సోమవారం హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వాస్తు పండిట్, భూమానంద ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు ధనుంజయ స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనుంజయ స్వామికి వారు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తా

### – ఉత్తమ కార్యకర్తగా ప్రశంసాపత్రం అందుకున్న కొత్తపల్లి సి నారాయణస్వామి

**రాప్తాడు మేజర్ న్యూస్** : రెట్టింపు ఉత్సాహంతో తెదేపా పార్టీ కోసం పనిచేస్తానని సోమవారం ఉత్తమ కార్యకర్తగా ప్రశంసా పత్రం అందుకున్న యూనిట్ ఇన్చార్జ్ సి నారాయణస్వామి అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ



కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెదేపా కార్యకర్త మూల స్తంభమని అలాంటి కార్యకర్తను గుర్తించే ఏకైక పార్టీ టిడిపి పార్టీ అని అన్నారు ఉత్తమ కార్యకర్తగా ఎంపిక అయినందుకు ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతకు మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళికి మండల తెదేపా నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు . ఈ సందర్భంగా మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్చార్జ్ నారాయణస్వామి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట నారాయణస్వామిని అభినందించారు.

## నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన డిప్యూటీ తాసిల్దార్ ఉదయ భాస్కర్

**కూడేరు మేజర్ న్యూస్**:- నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ఉదయ భాస్కర్ మరియు మండల స్థాయి అధికారులు కలిసి



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టీ. శాంతి కుమారి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగదివ్య. వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసులు. అంగన్వాడి సూపర్వైజర్ సురేఖ. మత్స్య శాఖ అధికారి పెద్దబాబు నాయక్. మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్. కూడేరు విఆర్ఓ రమేష్. హౌసింగ్ ఏఈ హనుమప్ప కంప్యూటర్ ఆపరేటర్ నారాయణస్వామి పాల్గొన్నారు.

## అశేష జనవాహిని మధ్య హిందూ సమ్మేళనం

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్**:- హిందూపురం పట్టణంలో శ్రీనివాస టాకీస్ సమీపంలోని బాలాజీ నగర్ సత్య సాయి నగర్ నందు , జన సేన నాయకులు నిమ్మకాయల రాము ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో




హాజరైన ప్రజలు ముఖ్య అతిథులుగా ప్రభు భక్త బృందదాస్ ఆర్ఎస్ఎస్ సంపర్క్ ప్రముఖ్ ఆలూరు రాఘవేంద్ర, డాక్టర్ వెంకటరమణ సుధా ప్రవంతి, ఆకుల సూర్యనారాయణ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. సెక్యూరిజం అనే పేరుతో కుహనా వాదులు స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు అయినా దేశంలో హిందూ సమాజాన్ని అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతమార్పిడులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తం కావాలని స్పష్టం చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మిత్రులందరికీ హిందూ ధర్మ పరిరక్షణ కోసం జరుగుతున్న కృషిని వారు కొనియాడారు. లక్షలాది సంవత్సరాల క్రితమే శ్రీరాముడు, శ్రీకృష్ణుడు సనాతన ధర్మాన్ని ఆచరించి ప్రపంచానికి అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో చారు కీర్తి, సురువు రామాంజనేయులు, చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.62

## ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాధరప్ప

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్**: సర్వజన మందిర్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ అవార్డు ప్రధాన మహోత్సవం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం మండలం గొల్లాపురం కు చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార




ప్రతినిధి టి గంగాధరప్ప ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ తరఫున మాదిగ ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేసిన టి గంగాధరప్ప కు ఈ అవార్డు రావడం పలువురు దళిత నాయకులు , ఎమ్మార్పీఎస్ నాయకులు కుల బాంధవులు సంతోషం వ్యక్తం చేస్తూ గంగాధరప్పకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సిఐటియు అఖిల భారత మహాసభల జయప్రదం చేయాలని సోమవారం నగరంలో నగర కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నగర కార్యదర్శి ఎస్.ముత్తుజా అధ్యక్షతన నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రెస్‌క్లబ్ నుంచి ప్రారంభమై సప్తగిరి సర్కిల్ మీదుగా పాతూరు గాంధీ బజార్, నీలం ట్యాకీస్ రోడ్డు, ఆర్‌టిసి బస్టాండ్, చంద్ర హాస్పెటల్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మికులు వారి ఐక్యతను చాటారు. మహాసభల ఆవశ్యకతను తెలియజేస్తూ నాయకులు చేసిన ప్రసంగాలు కార్మికులను ఉత్తేజపరిచాయి. సిఐటియు 18వ అఖిలభారత మహాసభల సందర్భంగా విశాఖపట్నంలో జనవరి 4వ తేదీన నిర్వహించే బహిరంగ సభలో తామూ పాల్గొంటామంటూ కార్మికులు బైక్‌యాత్ర వద్ద నాయకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో కార్మికుల హక్కులు హరింపునకు గురవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం సిరసావహిస్తూ కార్మికులను కష్టాల్లో నెట్టేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్‌లు అమలు చేసి కార్మికులను వెట్టిచాకిరి, బానిసత్వంలోకి నెట్టివేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాసే విధానాలు ప్రమాదకరం అన్నారు. కార్మిక వర్గం ఏకమై హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేసేంత వరకు సిఐటియు పోరాటం చేయనుందన్నారు. జనవరి 4వ తేదీన విశాఖ పట్నంలో జరిగే సిఐటియు 18వ అఖిల భారత మహాసభ బహిరంగ సభలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.గోపాల్, నగర అధ్యక్షులు వై.వెంకటనారాయణ, నగర ఆఫీస్ బేరర్స్ ఎర్రిస్వామి, తిరుమలేసు, మెడికల్ హెల్త్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నల్లమ్మ, మున్సిపల్ యూనియన్ మంత్రి వరలక్ష్మి, మరియమ్మ, పెన్న, గూడ్‌సెడ్ హమాలీ యూనియన్ మేస్త్రీలు మసూద్, సుధాకర్, సులేమాన్, ఎస్టేట్ హమాలీ యూనియన్ నూర్‌బాషా, ఆటో యూనియన్ నాగరాజు, ఆది పాల్గొన్నారు.



## తెదేపా నూతన జిల్లా కమిటీ సభ్యులను సన్మానించిన తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం నియోజకవర్గం నుంచి నూతనంగా ఎన్నికైన పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ రత్నమ్మ, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రఘురాం, శ్రీనివాస్ మూర్తి,పార్లమెంట్ అఫీషియల్ స్పోక్ పర్సన్ నాగేంద్ర ను అదేవిధంగా పార్లమెంట్ సెక్రెటరీ ఓబులేష్ ను తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సభ్యులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తో చెత్త..

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ చెత్త అక్కడే చోద్యం చూస్తున్న పర్యవేక్షణ అధికారులు పట్టించుకోని శానిటేషన్ వ్యవహారం



**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వ్యవహారం రోజురోజుకు అత్యంత దయనీయమైన పరిస్థితిలో నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగానికి అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో రోగులకు ఉపయోగపడే బెడ్ షీట్ల ను చెత్తకు వినియోగిస్తూ నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నూతన కాంట్రాక్టర్ బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వ్యవహారం అత్యంత గందరగోళంగా కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసిన నేపథ్యంలో కాంట్రాక్టర్ కు వీరు తొత్తులుగా మారారని దీంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా వీరి వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. దీనికి తోడు ఇక్కడి ఉన్నతాధికారుల నోట్లు మూయించేందుకు నూతన కాంట్రాక్టర్ వారికి భారీ మొత్తంలో నగదు అందించిన నేపథ్యంలోనే వీరు తమ నోర్లు మూసుకొని కూర్చున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని శానిటేషన్ కాంట్రాక్టర్ తో వీరికి కుదుర్చున అత్యంత దౌర్భాగ్యమైన ఒప్పందం కారణంగా ఆసుపత్రిలోని చెత్త వ్యవహారం పై నోరు మెదపకుండా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. రోగులకు వినియోగించే బెడ్ షీట్లను సైతం వీరు వాడుకుంటున్న కనీసం పట్టించుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సదరు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ తలారి గౌతమికి వాల్మీకి ఉద్యోగ సంఘం ఘన సన్మానం



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :-** పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన తలారి గౌతమి సోమశేఖర్ ని కళ్యాణదుర్గం నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. చైర్‌పర్సన్ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు వాల్మీకి సామాజిక వర్గానికిచెందిన వ్యక్తికి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించినందుకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కి ఉద్యోగ సంఘం నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వాల్మీకి ముద్దుబిడ్డకు ఈ గొప్ప గౌరవం దక్కడం పట్ల సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ ఎదుగుదలకు ప్రేరణగా నిలవాలి ఈ సందర్భంగా వాల్మీకి ఉద్యోగ సంఘం నేతలు మాట్లాడుతూ వాల్మీకులు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గౌతమి ఉన్నత పదవులను అధిరోహించి, సమాజంలో వాల్మీకి బిడ్డలకు ఒక ఆదర్శంగా ప్రేరణగా నిలవాలని కోరారు. పట్టణ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తూనే, సామాజిక ఎదుగుదలకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉపాధ్యాయ మరియు ఉద్యోగ సంఘం ప్రతినిధులు, నాయకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఎటువంటి ఆందోళన వద్దు

# అండగా వుంటాం

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని కేజీబీవీ టైప్ ఫోర్ హాస్టల్‌లో విద్యార్థులు ఆందోళనకు దిగారు. తమకు సేవలందిస్తున్న టీచర్‌ను ట్రాన్స్ఫర్ చేయవద్దని కోరుతూ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వెంటనే స్పందించి, సంబంధిత అధికారులను సమస్యపై సమగ్రంగా విచారణ చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు తక్షణమే హాస్టల్‌కు చేరుకొని పరిస్థితిని పరిశీలించి, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.తదనంతరం ఎమ్మెల్యే శ్రావణి శ్రీ వీడియో కాల్ ద్వారా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా తెలుసుకున్నారు. గతంలో జరిగిన కొన్ని తప్పిదాల కారణంగానే సంబంధిత టీచర్‌కు ట్రాన్స్ఫర్ జరిగిందని విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు లోనవ్వవద్దని, హాస్టల్ ఇన్‌చార్జ్‌గా కేజీబీవీ ఎస్.ఓ గీతారాణి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, ఈ విధంగా ఆందోళనలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తామని, తాము ఎప్పుడూ విద్యార్థులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ స్పష్టంగా తెలియజేశారు.ఎమ్మెల్యే స్పష్టత, భరోసాతో విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేసి, ఆందోళనను విరమించారు.

## ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో పాఠశాలకు కుర్చీలు వితరణ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని పెద్ద పోలమడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం కుర్చీల వితరణ జరిగింది.మొత్తం రూ. 88,500 విలువగల 50 కుర్చీలు, టేబుల్స్, ఒక ప్రింటర్ వస్తువులను బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 రామ గోవిందరెడ్డి, ఐడిబిఐ బ్యాంకు సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



### వాతావరణ అనుకూల

# వ్యవసాయపై అవగాహన

### అధిక దిగుబడికి సూచనలు




**కుందుర్పి( మేజర్ న్యూస్)** మండలంలో రైతులు వాతావరణానికి అనుకూలమైన పంటలపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో యాక్షన్ పెట్రా మరియు ఎకాలజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి కన్వర్జేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎఫ్ ఎకాలేజీ కోఆర్డినేటర్ రుద్రయ్య,ప్రత్యేక వ్యవసాయ అధికారి వీరభద్ర లు హాజరయ్యారు.గ్రామీణ ఉపాధిహామీ,వ్యవసాయ, మల్బరీ, విద్యా,పశువర్ధక మరియు ఉపాధిహామీ శాఖలతో కలిపి ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో అనేకమంది ముఖ్యఅతిథులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికంప్యూటర్ సమాజంలో కూడా రైతులు పెట్టాల్సిన పంటలపై వారికి అవగాహన లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,దానివల్ల రైతుమరింత అప్పుల్లో కూరుకుబోయే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుత వాతావరణం కి అనుకూలమైన వ్యవసాయ పంటలు సాగుచేసి వారు సాగు చేసిన పంటల్లో మంచిదిగుబడి తీసుకురావడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రస్తుతం ఉన్నవాతావరణకు అనుకూలంగా ఎలాంటి పంటలు పెట్టాలో రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విహెచ్ఎ రమ్య, ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మి శంకర్, మండలవిద్యాశాఖ అధికారి తిప్పేస్వామి, వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ మల్బరీ శాఖ అధికారి పాతన్న,జాతీయ గ్రామీణఉపాధిహామీ పథకం అధికారి మురళి, ఎంటిఎల్ నారాయణస్వామి ఏఎఫ్ ఎకాలజీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## నూతన ఏపీఐఐసి డైరెక్టర్లతో
# చైర్మన్ అధ్యక్షతన బోర్డు మీటింగ్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఎపిఐఐసి కార్యాలయంలో సోమవారం నూతనం గా ఎన్నుకోబడ్డ డైరెక్టర్ల తో 250 వ బోర్డు మీటింగ్ ను నిర్వహించిన చైర్మన్ మంతెన రామరాజు అధ్యక్షతన బోర్డు మీటింగ్ జరిగినది మీటింగ్ పలు సమస్యలపై చర్చించడమైనది అందులో భాగంగా ఏపీఐఐసి డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జోనల్ కార్యాలయం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించాలని చైర్మన్ మంతెన రామరాజు దృష్టికి తీసుకు వెళ్లడమైనది చైర్మన్ మాట్లాడుతూ సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తామని హామీ ఇవ్వడమైనది అని ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ తెలపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అభిషిక్త్ కిషోర్ ,కంపెనీ సెక్రటరీ శివారెడ్డి, ఇ.డి ప్రతాప్.అధికారులు పాల్గొన్నారు.